పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 144 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 24-8-2026 పేజీలు 12 వేల 5/-

# రాష్ట్రానికి అవమానం

## తెలంగాణకు పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడానికి కుట్ర

**గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. నన్ను అడ్డుకోవడమేంటి?**
**లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. అమెరికాకు నిరాకరణా?**
**విదేశీ పెట్టుబడులు గుజరాత్‌కు రాకుండా తెలంగాణకు వెళతాయనే నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించారు**
**ఇది రాజకీయ వివక్ష, చిన్నచూపు, రాష్ట్రంపై చులకనభావం**
**ఇంకా గుజరాత్‌కు సీఎం, సలహాదారుగానే మోదీ వ్యవహారశైలి**
**సత్సంబంధాలకు మేం ప్రయత్నిస్తున్నా కేంద్రం సహకరించట్లేదు**
**ప్రధాని మోదీ పాకిస్థాన్ వెళ్లవచ్చు.. మేం అమెరికా వెళ్లకూడదా!?**
**విదేశాల్లో ఎవరినైనా కలిసేది షెడ్యూలు ప్రకారమే**
**అక్కడ అడుగడుగునా వెంట విదేశీ రాయబారులుంటారు**
**నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు.. ఒప్పందాలతో అధికారులు తిరిగొస్తారు**
**కేంద్రం, ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన సీఎం రేవంత్**
**సురేఖ అంశంపై కమిటీ నిర్ణయం తీసుకుంటుందని వ్యాఖ్య**




హైదరాబాద్,ఆగస్టు 24 : మీడియా టుడే

"నేను అమెరికా వెళ్లాలనుకున్న సమయంలోనే 'వైబ్రెంట్ గుజరాత్' పేరిట ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ కూడా పెట్టుబడుల కోసం అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లారు. అమెరికా పెట్టుబడులు గుజరాత్‌కు రాకుండా, తెలంగాణకు వెళ్తాయన్న ఉద్దేశంతో నా పర్యటనకు అనుమతి నిరాకరించారు. గుజరాత్ అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశం తప్ప రాజకీయ కారణాలేవీ లేవు. ఇది పూర్తిగా రాజకీయ వివక్ష. తెలంగాణ అభివృద్ధిని అడ్డు కోవడమే. కేంద్రం వైఖరి ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం" అని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తన పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణకు వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించ డానికే కేంద్రం కుట్ర చేసిందంటూ ధ్వజమెత్తారు. లండన్ పర్యటనను ముగించుకుని సోమవారం హైదరాబాద్ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్‌లో భాగంగా తెలంగాణ రైజింగ్- 2047 లక్ష్యంతో విదేశీ పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లాలన్న తన పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. తమ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా ఖండిస్తున్నారని, పార్లమెంటులో తమ పార్టీ ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తుతారని తెలిపారు. "తెలంగాణను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తోంది. చిన్నచూపుతో వివక్షను ప్రదర్శిస్తోంది. నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడమంటే.. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలను అవమానించినట్టే. పైగా, అనుమతి నిరాకరణకు రాజకీయ కారణాలను ఆపాదించడం సమంజసం కాదు. లండన్, అమెరికా పర్యటనలకు సంబంధించి విదేశాంగ శాఖకు దరఖాస్తు చేసిన సమయంలోనే అన్ని వివరాలను, సమావేశాల వివరాలను వెల్లడించాను. అయినా, లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. అమెరికాకు అనుమతి నిరాకరించడం ఏమిటి!?" అని ప్రశ్నించారు. మోదీ ఇంకా గుజరాత్‌కు సీఎం మాదిరిగా, సలహాదారు మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం వైఖరితో తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు రావేమోనన్నదే తమ ఆక్రోశమని అన్నారు. కేంద్రంతో సత్సంబంధాలతో సాగాలని తాము ప్రయత్నిస్తున్నా.. కేంద్రం సహకరించడం లేదని తప్పుబట్టారు. మోదీ ప్రధాన మంత్రి అయిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం సన్నగిల్లి, నిరంకుశత్వం పెరిగిందన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రం అడ్డుకుంటోందని, ముందుగానే అన్ని వివరాలు నివేదించినా.. లండన్‌కు అనుమతినిచ్చి.. అమెరికా పర్యటనకు నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. పైగా, తాను అమెరికాలోని హార్వార్డ్ యూనివర్సిటీలో చదువుకున్నానని, ఒప్పందాల విషయంలో తనకు అవగా హన ఉందని, ఆహ్వానం కూడా ఉందని వివరించారు.

# పాలిటెక్నిక్‌లపై ఉన్నతస్థాయి కమిటీ

**చైర్మన్‌గా కేశవరావు, సభ్యులుగా కోదండరాం, శాంతాసిన్హా తదితరులు**
**పాలిటెక్నిక్ విద్య ఆధునికీకరణ, విద్యార్థుల కెరీర్ హక్కుల పరిరక్షణపై అధ్యయనం**
**30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని నిర్దేశం**
**పాలిటెక్నిక్‌ల ప్రైవేటీకరణ ఆపాలి: సీపీఎం**



హైదరాబాద్,ఆగస్టు 24 :మీడియా టుడే

పాలిటెక్నిక్ విద్యను మరింత ఆధునికీకరించడంతో పాటు విద్యార్థుల విద్య, కెరీర్ హక్కుల పరిరక్షణపై అధ్యయనం కోసం ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, రిటైర్డు ప్రొఫెసర్ శాంతా సిన్హా, విద్యుత్తుశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్‌తో పాటు విద్యుత్‌శాఖ కార్యదర్శిని సభ్యులుగా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌ను మెంబర్ కన్వీనర్‌గా నియమించింది. 30 రోజుల్లో సిఫారసులతో నివేదికను అందజేయా లని కమిటీని నిర్దేశించింది. భవిష్యత్తు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దడానికి పాలిటెక్నిక్ విద్యను మరింత బలోపేతం చేయడం, పాఠ్యాంశాలలో మార్పులు, ఆధునిక మౌలిక సదుపాయాల ఏర్పాటు, పరిశ్రమలతో అనుసంధానం.. తద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పాలిటెక్నిక్ విద్యావ్యవస్థ.. నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా పని చేసేలా జూన్ 16న ఉత్తర్వులను జారీ చేసింది. అయితే పాలిటెక్నిక్ విద్యను, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకు రావడంపై పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులలో ఆందోళన మొదలైంది. పాలిటెక్నిక్ విద్యను ప్రభుత్వం ఏం చేయబోతోంది, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయి? తదితర సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే సమగ్ర అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాగా, రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను ఆపాలని సీపీఎం డిమాండ్ చేసింది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న సాంకేతిక విద్యను బలహీనపరచడం సరికాదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవో 97ను తక్షణం రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను రాష్ట్ర సాంకేతిక విద్యలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

### అజిత్ దోభాల్‌కు త్వరలో

# స్థానచలనం?

**భద్రతా సలహాదారుగా తప్పించి గవర్నర్‌గా నియామకం!**

న్యూఢిల్లీ, ఆగస్టు 24 మీడియా టుడే



కేంద్ర ప్రభుత్వ అధికార వ్యవస్థలో భారీ మార్పులు జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీంట్లో భాగంగా.. 81 ఏళ్ల వయసున్న జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్, 78 ఏళ్ల వయసున్న ముఖ్య కార్యదర్శి పీకే మిశ్రాలను ఆయా కీలక పదవుల నుంచి తప్పించవచ్చని ఆ వర్గాలు తెలిపాయి. వీరిని గవర్నర్ తదితర పదవుల్లో నియమించే అవకాశాలున్నట్లు సమాచారం. మంత్రివర్గంలోనూ భారీ మార్పులు చేర్పులు ఉంటాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సెప్టెంబరు 7, 8 తేదీల్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ఆమోదింపజేసుకోవాలని ప్రధాని మోదీ భావిస్తున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆయన ఆంతరంగిక వర్గాలతో చర్చించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక సమావేశాలు పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో భాగంగానే జరుగుతాయని, అందుకే గత వర్షాకాల సమావేశాలను రాష్ట్రపతి ప్రోరోగ్ చేయలేదని అధికార వర్గాలు గుర్తు చేశాయి. డీఎంకే, ఎన్సీపీ (శరద్ పవార్)లతో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని, ఎన్డీఏలో చేరేందుకు, కేంద్రంలో కీలకమైన క్యాబినెట్ పదవులను స్వీకరించేందుకు ఈ పార్టీలు సిద్ధమైనట్లు సమాచారం. సెప్టెంబరు మొదటి వారంలోపు కేంద్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం, క్యాబినెట్‌లో కీలక మార్పులు జరుగుతాయని, గవర్నర్ల నియామకం ఉంటుందని ఊహాగానాలున్నాయి.

# భారత్ వ్యతిరేకులతో భేటీయా?

**అందుకే అమెరికాలో సీఎం పర్యటనకు నో**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

హైదరాబాద్,ఆగస్టు 24 : మీడియా టుడే



అమెరికా పర్యటనలో భారత్ వ్యతిరేక శక్తులతో భేటీ కానున్నట్లు అందిన సమాచారం వల్లే సీఎం రేవంత్‌రెడ్డికి అగ్రరాజ్య పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు చెప్పారు. గతంలో 2సార్లు అమెరికాకు, లండన్, దావోస్, సింగపూర్‌లకెళ్లినప్పుడు ఆయన పర్యటనకు అనుమతించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫీజు బకాయి- బీజేపీ లడాయి దీక్షా శిబిరం వద్ద ఆయన మీడియాతో వ్యూహాత్మక భాగస్వామి ఎవరో వెల్లడించనందునే సీఎం రేవంత్ యూఎస్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదన్నారు. సీఎంలు, మంత్రులు విదేశాలకెళితే.. ఎవరెవరిని కలుస్తారన్న విషయమై ప్రొటోకాల్స్ ఉంటాయన్న రాంచందర్‌రావు.. 'న్యూయార్క్ మేయర్ మమ్దానీ వంటి భారత వ్యతిరేక శక్తులతో మీరు కలవాల్సిన అవసరమేంటి?ఆయనతో భేటీ కావాలని రాహుల్ చెప్పారా? దేశ ద్రోహులతో భేటీలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఎందుకు అనుమతిస్తుంది?' అని నిలదీశారు. పర్యటన ప్రణాళిక ఇవ్వకుండా కళ్లు గప్పడానికి ప్రయత్నించినందుకు ప్రజలకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మోదీ వల్లే వాణిజ్య బంధం బలపడింది: పుతిన్

న్యూఢిల్లీ, ఆగస్టు 24: మీడియా టుడే

ప్రధాని నరేంద్ర మోదీపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన వల్లే భారత్, రష్యా మధ్య వాణిజ్య బంధం బలపడిందని తెలిపారు. అలాగే వ్యాపారం కూడా వృద్ధి చెందిందని చెప్పారు. సోమవారం రాజధాని మాస్కోలో అధ్యక్షుడు పుతిన్‌తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుతిన్‌పై విధంగా స్పందించారు. త్వరలో ప్రధాని మోదీతో భేటీ అవుతానని పుతిన్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను పుతిన్ గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ, పార్లమెంటరీ, ఆర్థిక రంగాల్లో సహకారం విస్తరించిందని వివరించారు. ఈ ఏడాది మన వాణిజ్య టర్నోవర్ పెరిగిందని పేర్కొన్నారు. గతేడాది కాస్తా తగ్గిందని.. కానీ ఈ ఏడాది పెరుగుతోందన్నారు. అందుకు రష్యా, భారత్ సంబంధాల అభివృద్ధికి వ్యక్తిగతంగా శ్రద్ధ వహిస్తున్న ప్రధాని మోదీయే కారణమని పుతిన్ అభిప్రాయపడ్డారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత ప్రధానితో భేటీ అయ్యే అవకాశం ఉందని పుతిన్ తెలిపారు.

# ఆంధ్రా పాప్‌కార్న్

## జన్యుపరంగా మార్పు చెందని మొక్కజొన్నకు శ్రీకారం

**కొత్త విత్తనాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, సీఎం**
**ఇది దేశంలోనే తొలి నాన్-జీఎంవో సీడ్**
**సాగులో స్వయం సమృద్ధే ఎన్‌డీఏ లక్ష్యం: సీఎం**
**వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్ తద్వారా విలువ పెరిగి రైతులకు లబ్ధి**
**యువత ఫుడ్ ప్రాసెసింగ్‌పై దృష్టిపెట్టాలి**
**రైల్వేస్టేషన్లలో ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ**
**నదుల అనుసంధానంతో నీటి భద్రత**
**సీమను ఉద్యాన హబ్‌గా మార్చేలా కార్యాచరణ**
**రూ.లక్ష కోట్ల వ్యయంతో అభివృద్ధి**
**ముసునూరు సభలో చంద్రబాబు స్పష్టీకరణ**



ఏలూరు, ఆగస్టు 24 : మీడియా టుడే

ఆంధ్రా పాప్‌కార్న్ అందుబాటులోకి వస్తోంది. జన్యుపరంగా మార్పుచెందని మొక్కజొన్న నూతన వంగడాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఇది దేశంలోనే తొలి నాన్-జీఎంవో మొక్కజొన్న కావడం విశేషం. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరులో గౌర్మెట్ పాప్‌కార్నికా సంస్థ ప్రాంగణంలో ఈ విత్తనాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. 'స్వదేశీ విధానంతో వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తుల్లో స్వయంసమృద్ధి సా?ధించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కేంద్రం, రాష్ట్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వాల ఆలోచన..'గా పేర్కొన్నారు. వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడాలన్నదే తమ సంకల్పమన్నారు. రైతులు ఉత్పత్తి చేసే పంటలకు విలువలను జోడించి ఎగుమతి చేయాలన్నదే ప్రభుత్వాల ధ్యేయమని తెలిపారు. పసుపు, మిరప, మొక్కజొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలని ఆకాంక్షించారు. ఆసియా మార్కెట్ నుంచి ప్రపంచంలోని పాప్‌కార్న్ గ్లోబల్ మార్కెట్‌ను విస్తరించే స్థాయికి ఆంధ్రప్రదేశ్ ఎదుగుతుందన్నారు. దేశీయంగా మొక్కజొన్న విత్తన ఆవిష్కరణ శుభ పరిణామమని తెలిపారు. 'మామూలుగా పనిచేస్తే జీవితాలు మూమాలుగానే ఉంటాయి.

# తప్పుంటే సరిదిద్దుకుంటాం..

**అక్రమాలకు పాల్పడితే వదలం**
**22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడొద్దు**
**ప్రతిపక్ష నేతలే రాద్ధాంతం చేస్తున్నారు: పొంగులేటి**




హైదరాబాద్,ఆగస్టు 24 : మీడియా టుడే

22ఏ భూముల వ్యవహారంలో ప్రభుత్వ పరంగా తప్పు జరిగితే సరిదిద్దుకుంటామని.. అక్రమాలకు పాల్పడి సర్కారు భూములను కాజేయాలనుకుంటే మాత్రం వదిలిపెట్టబోమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి హెచ్చరించారు. ప్రైవేటు ఆస్తులు 22ఏలో ఉన్నంత మాత్రాన ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. 22ఏ పేరుతో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22ఏ వివాదంపై ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల్లో 98 శాతం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని చెప్పారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని రెండు రెవెన్యూ గ్రామాల్లో 122 ఎకరాలు, మరో చోట 400 ఎకరాలు కలిపి 522 ఎకరాలు ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారాలను మంత్రి ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిందన్నారు. ఇలాంటి భూములు నిషే?ధిత జాబితాలో పెట్టడం తప్పా అని ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో 1958కి ముందు రికార్డు ఉన్నట్లు చూపి.. గత ప్రభుత్వంలో అబద్ధాల రావు (హరీశ్‌రావునుద్దేశించి) భూములపై హక్కులు సృష్టించి ధారాదత్తం చేశారని దుయ్యబట్టారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ సర్వే నంబరు 403లో సుమారు 1,288 ఎకరాల విస్తీర్ణముంటే అందులో కేవలం రెండు ప్లాట్లు మాత్రమే 22ఏ జాబితాలో ఉన్నాయన్నారు. మొత్తం సర్వే నంబరును 22ఏలో చూపడం వల్ల సీఎం నివాసంతో పాటు తన నివాసం కూడా నిషేధిత జాబితాలో చేరిందన్నారు. దాన్ని గుర్తించి వెంటనే సరిచేశామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారంలో సర్వే నంబరు 172 ప్రభుత్వ భూమి, 173 ప్రైవేటు భూమి.. అయితే 173 పేరుతో అనుమతులు తీసుకుని 172లో నిర్మాణాలు చేశారన్నారు. ఇలాంటి వాటిని 22ఏలో పెట్టకూడదా..? అని ప్రశ్నించారు. మేడ్చల్ జిల్లా పర్వతాపూర్ ప్రాంతంలో రెవెన్యూ గ్రామానికి, దానికి అనుబంధ ఆవాసానికి ఒకే తరహా సర్వే నంబర్లు కేటాయించడంతో భూ వివాదాలు తలెత్తాయని చెప్పారు. ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు.22ఏ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబరుకు ఇప్పటివరకు 1,162 కాల్స్ వచ్చాయని పొంగులేటి వివరించారు.

# సీసీ రోడ్డు, తాగునీటి పనులకు శంకుస్థాపన



సూర్యాపేట, ఆగస్టు 24 (మీడియా టుడే)
పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 34వ, 2వ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. 34వ వార్డులో ఎంపీ గ్రాంట్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, 2వ వార్డులోని ఎస్సీ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తాహెర్, సయ్యద్ తన్వీర్ హుస్సేన్, మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాన్ని చీట్ చేసి ప్రజల ప్రాణాలకు హాని కలిగించి నష్టపరుస్తున్న

## గరిడేపల్లి సునంద రైస్ మిల్లు రీ ఓపెనింగ్‌కి ఎప్పటికీ పర్మిషన్ ఇవ్వకూడదు

గరిడేపల్లి ఆగస్టు 24 మీడియా టుడే:
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఈరోజు ప్రజావాణిలో గరిడేపల్లి మండల ఎం.ఆర్.పి.ఎస్. అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఎంపీడీవోకీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ ప్రజాఆవాసంలో గల సునంద రైస్ ఇండస్ట్రీస్ వారు ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా ప్రజలకు ఆరోగ్యపరంగా, పొల్యూషన్ పరంగాపరంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇట్టి విషయమై అనేకసార్లు ప్రభుత్వాలకి విన్నవించామని, వారు స్పందించి వెంటనే మిల్లు పై విజిలెన్స్ అధికారులు మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించడం, ప్రభుత్వానికి లెక్కల్లో చూపించని ప్రజాధనం తప్పుడు లెక్కలను గుర్తించి 22 కోట్ల భారీ కుంభకోణానికి పూనుకొని ప్రభుత్వానికి నష్టం కలిగించిన సునంద మిల్లును గుర్తించడం, సంబంధించిన మిల్లు యజమానులపై కేసు కావడం రిమాండికి కూడా పంపడం జరిగింది. ఈ విధంగా ఇన్ని విధాల అవకతవకలకు పాల్పడిన మిల్లుకి ఇక ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వకూడదు అని ప్రజాప్రాణాలు, ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతూ, సునంద మిల్లుని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటనలో తెలుపడం జరిగింది. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని అందరి ఆధ్వర్యంలో ధర్నాలకు ప్రజా ఉద్యమాలకు వెనకాడ బోమని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్. మండల ఉపాధ్యక్షుడు దూరే వినోద్, గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటే రవి, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి మైసయ్య మొదలైన వారు పాల్గొన్నారు.



## 47 ఏళ్లుగా నివసిస్తున్న కాలనీవాసుల సమస్య పరిష్కరించాలి

### ప్రభుత్వ భూమి పేరుతో రిజిస్ట్రేషన్లు, అనుమతులు నిలిపివేయడంపై అధికారులకు వినతి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 24 న్యూస్
మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని +ఎవీజ 58వ డివిజన్ ప్రశాంతి హిల్స్, చింతలకుంట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 1/2, 1/2ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీవాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అధికారులను ఆశ్రయించారు. చింతలకుంట రెవెన్యూ సర్వే నంబర్ 1/2లో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న న్యూ బృందావన్ కాలనీలో 260 ప్లాట్లు ఉండగా, సుమారు 250 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు. అలాగే సర్వే నంబర్ 1/2ఆలో సుమారు 5 ఎకరాల్లో 119 ప్లాట్లు ఉండగా, 115 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకుని దాదాపు 47 సంవత్సరాలుగా నివసిస్తున్నట్లు పేర్కొన్నారు. తాము ఇళ్ల నిర్మాణానికి అనుమతులు పొందడంతో పాటు ఎల్ఆర్ఎస్ చెల్లించామని, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నామని, 2017 వరకు తమ ఇళ్లకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని కాలనీవాసులు తెలిపారు. అయితే 2017 ఫిబ్రవరి నుంచి ఈ ప్రాంతాన్ని ప్రొహిబిటెడ్ ఏరియా, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ రిజిస్ట్రేషన్లు, కొత్త అనుమతులు నిలిపివేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే 2025 వరకు మున్సిపల్ అనుమతులు, డోర్ నంబర్లు కూడా జారీ చేసిన పరిస్థితి ఉందని కాలనీవాసులు తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ నేపథ్యంలో సుమారు 160 మంది కాలనీవాసులు కలిసి ఎమ్మార్వో కార్యాలయంతో పాటు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం 22-ఏ జీవో పరిధిలో సమస్యలు ఉన్న వారికి పరిష్కారం చూపుతామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో తమ సమస్యపై కూడా ప్రత్యేక దృష్టి సారించి న్యాయం చేయాలని వారు కోరారు. కాలనీవాసుల వినతిపై డిప్యూటీ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, రెండు వారాల్లో ఈ విషయంపై సమాచారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కాలనీవాసుల సమస్యకు ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు త్వరితగతిన పరిష్కారం చూపాలని మాజీ కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ కోరారు.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం అందించాలి

### జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు జిల్లా కలెక్టరేట్ ఆగస్టు24(మీడియా టుడే)**
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు అందించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి) లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, ఎం. సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 44 దరఖాస్తులు రాగా, వాటిలో భూమికి సంబంధించినవి 15, ఇందిరమ్మ ఇండ్లకు 4, పెన్షన్లకు 7, ఇతర శాఖలకు సంబంధించినవి 18 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిం చాలని, ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరిం చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రవి కుమార్, ఆర్డీఓ కృష్ణవేణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**రేపు జిల్లావ్యాప్తంగా భారీగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలి**

**మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**ములుగు జిల్లా ఆగస్టు24(మీడియా టుడే)**
వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం, వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, డిఎఫ్ఓ వికాస్ మీనా తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. రేపు వన మహోత్సవంలో భాగంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతి నిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి, కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి ఆర్ డి ఓ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేఎల్ఆర్

### మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 24 న్యూస్**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ముందుకు సాగుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు, విద్యార్థులు, యువత, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కేఎల్ఆర్.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. "పదవి కంటే ప్రజాసేవే ముఖ్యం. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అనే సంకల్పంతో కేఎల్ఆర్ పనిచేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. మహేశ్వరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కేఎల్ఆర్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది

**రాష్ట్రంలో 2000 పాఠశాలలు మూతపడ్డాయి...**

**107 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు..**

**97 జీవో తీసుకువచ్చి ఇప్పుడు పాలిటెక్నిక్ విద్యను కూడా నాశనం చేసే పని మొదలుపెట్టారు..**

**కెసిఆర్ ప్రభుత్వం 1000 గురుకులాలు స్థాపించింది..**

**400 మంది పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్లను కెసిఆర్ క్రమబద్ధీకరించారు..**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్..**



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 24**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలను నిర్వీర్యం చేశాడు..ఇప్పుడు విద్యా రంగాన్ని కూడా పూర్తిగా నాశనం చేసే పనిలో ఉన్నాడు..రాష్ట్రంలో 2000 పాఠశాలలు మూత పడ్డాయి..1,26,000 అడ్మిషన్లు తగ్గాయి..కెసిఆర్ ప్రభుత్వం 1000 గురుకులాలు స్థాపించి 7 లక్షల మంది విద్యార్థులకు విద్యను అందించింది...ప్రస్తుతం మాత్రం 107 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఇద్దరు గురుకుల పాఠశాలలు నిర్వీర్యం చేయాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకొచ్చారు..ప్రభుత్వ మరియు ప్రైవేటు కలిసి 97 పాలిటెక్నిక్ కళాశాలలు రాష్ట్రంలో ఉన్నాయి..ఇప్పుడు ప్రభుత్వం 97 జీ.ఓ తీసుకువచ్చి పాలిటెక్నిక్ విద్యా ను కూడా నాశనం చేసే పని మొదలుపెట్టారు కెసిఆర్ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ కోసం 400 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ లను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది..

## మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్ట్ 24**
నియోజకవర్గంలోని సోమవారం గణపురం మండలంలోని చెల్పూర్ శివారులో ఉన్న మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు నూతనంగా నిర్మిస్తున్న హాస్టల్ భవన నిర్మాణ పనులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్మాణంలో ఉన్న ప్రతి గదిని సందర్శిస్తూ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సెప్టెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. సుమారు 242 మంది విద్యార్థుల వసతి సౌకర్యార్థం నిర్మిస్తున్న ఈ హాస్టల్ భవనాన్ని నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. భవన నిర్మాణం పూర్తైన అనంతరం హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అవసరమైతే అదనపు నిధులు కూడా కేటాయించి విద్యార్థులకు మెరుగైన వసతి వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్,వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్టు ఆటో కార్మికులకు 12000 ఆర్థిక సహాయం అందించాలి

### కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలి



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 24**
రాష్ట్రవ్యాప్తంగా ఆటో జెసి బందుకు పిలుపు మేరకు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల ఆటో యూనియన్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించాయి.. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతిరోజు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి అని గత 40 సంవత్సరాలుగా ఎందరోఆటో నడుపుతూ జీవిస్తున్నారు..అయితేఆటో కార్మికులకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి ..అంతేకాకుండా వారి పిల్లలకు సరైన విద్య మరియు వైద్యం అందడం లేదు.. చాలామందికి కనీసం డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు కూడా రాలేదు.. ఇంకా అనేక రకాల సమస్యలు ఉన్నాయి..వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలి.. మరియు ఆటో కార్మికులకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొంది. దాన్ని అమలు చేయాలి..ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో ఆటో కార్మికులకు కూడా కార్పొరేట్ వైద్యం అందించాలి..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయింది..కావున మా సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాము..అని జగిత్యాల జిల్లా ఆటో యూనియన్ నాయకులు అన్నారు

మీడియా టుడే

మంగళవారం, ఆగస్టు 25, 2026

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలి

**- ఎమ్మార్వో అనిల్ బాబు - కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం**

**సర్పంచ్ మమత సతీష్ గౌడ్**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే ఆగష్టు 24:**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందరు సద్వినియోగశీ చేసుకోవాలని కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోనీ రైతు వేదిక లో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్టీ రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అర్హులందరి అందిస్తామన్నారు. అనంతరం సర్పంచ్ మమత సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమశీ కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం కు ప్రజలు అందరూ తోడుగా అండగా ఉండాలని కోరారు. స్మార్ట్ కార్డ్స్ ను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి కృతజ్ఞతలు, లబ్ధిదారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, వివిధ గ్రామ ల సర్పంచ్ లు నాయకులు దరావత్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయపల్లిలో ఆధార్ అప్డేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ కరుణాకర్



**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ( ప్రైమరీ స్కూల్లో )ఆధార్ అప్డేషన్ కేంద్రాన్ని ప్రారంభించిన దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఏసద్వినియోగం చేసుకోవలసిందిగా సర్పంచ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆత్మకూరు(ఎం)ఎంపిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు అప్లికేషన్లు

**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సోమవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నోడల్ అధికారి అయినా ఎంపీడీవో జె రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు అప్లికేషన్లు వచ్చినాయి. అందులో3 రెవెన్యూ శాఖకు,1విద్యుత్ శాఖకు,1నీటిపారుదల శాఖకు సంబంధించినవి సమర్పించారు. గత వారం నిర్వహించిన ప్రజావాణికి కూడా 5 అప్లికేషన్లు రావటంజరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారికంగా ఎంపిడిఓ జె రాములు నాయక్, తహసీల్దార్ లావణ్య, ఎంపిఓ నారగోని శ్యామ్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ, ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్ ఏఈ, ఎంఈఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో సోమవారం రోజు బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన ఎస్కే జమాలుద్దీన్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వరుణ యాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఆగస్టు 24 (మీడియా టుడే):**



రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని శివాలయం లో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా లభించి రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కిరాయి సర్టిఫికెట్లతో మెడికల్ షాపుల నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

**ఫార్మసీ అర్హత లేని వ్యక్తులతో మందుల విక్రయాలు ప్రజారోగ్యానికి ముప్పు**

**- డాక్టర్ అజిత్ కుమార్ గట్టు- ఫార్మసిస్టులకు కనీస వేతనం రూ.30 వేలు ఇవ్వాలి**



**ములుగు జిల్లా ఆగస్టు24(మీడియా టుడే)**
రాష్ట్రవ్యాప్తంగా పలు మెడికల్ షాపులు ఫార్మసిస్టుల సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని, ఫార్మసీ విద్యార్హతలు లేని వ్యక్తులతో నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అజిత్ కుమార్ గట్టు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న మందుల విక్రయ వ్యవస్థలో నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఫార్మసీ విద్యను అభ్యసించి, సంబంధిత అర్హతలు కలిగిన ఫార్మసిస్టుల పేరుతో లైసెన్సులు పొందిన అనంతరం, వారు అక్కడ ప్రత్యక్షంగా సేవలు అందించకుండా కేవలం వారి సర్టిఫికెట్లను ఉపయోగించుకుని కొందరు మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారని డాక్టర్ అజిత్ కుమార్ గట్టు ఆరోపించారు. ఇలాంటి విధానానికి అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత డ్రగ్ కంట్రోల్ అధికారులపై ఉందన్నారు.

### అర్హత లేని వ్యక్తులతో మందుల విక్రయాలు ప్రమాదకరం

మందుల వినియోగం విషయంలో సరైన అవగాహన, ఫార్మసీ విద్యార్హతలు లేకుండా వ్యక్తులు మందులు ఇవ్వడం వల్ల రోగులకు సరైన మోతాదు, మందుల పరస్పర ప్రభావాలు, దుష్ప్రభావాలు వంటి అంశాలపై తగిన సలహా అందకపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మెడికల్ షాప్‌లో మందులు విక్రయించే వ్యవస్థలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమని, కేవలం లైసెన్స్ కోసం ఫార్మసిస్ట్ సర్టిఫికెట్‌ను ఉపయోగించడం వల్ల ఫార్మసీ వృత్తి గౌరవం దెబ్బతినడమే కాకుండా ప్రజలకు నాణ్యమైన ఔషధ సేవలు అందకుండా పోతాయని అన్నారు.

### కిరాయి సర్టిఫికెట్ల వ్యవస్థను అరికట్టాలి

ఫార్మసీ అర్హతలు లేని వ్యక్తులు ఇతరుల సర్టిఫికెట్ల ఆధారంగా మెడికల్ షాపులు నిర్వహించే పరిస్థితి ఉంటే, సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ అజిత్ కుమార్ గట్టు కోరారు. ఫార్మసిస్ట్ నిజంగా సంబంధిత మెడికల్ షాప్‌లో విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే అంశాన్ని అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు.రాబోయే కాలంలో ఫార్మసీ విద్యను పూర్తి చేసి, నిర్దేశిత అర్హతలు కలిగిన వ్యక్తులకే మెడికల్ షాప్ లైసెన్సులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు మందులు అందించే బాధ్యతను అర్హత కలిగిన ఫార్మసిస్టులకే అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

### ఫార్మసిస్టులకు కనీస వేతనం రూ.30 వేలు ఇవ్వాలి

మెడికల్ షాపులు, ఫార్మసీల్లో పనిచేస్తున్న ఫార్మసిస్టుల వేతనాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్ అజిత్ కుమార్ గట్టు డిమాండ్ చేశారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో ఫార్మసిస్టులు తమ విద్యార్హతలకు, బాధ్యతలకు తగిన వేతనం పొందడం లేదని అన్నారు.ప్రజలకు నేరుగా ఔషధ సేవలు అందిస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్న ఫార్మసిస్టులకు కనీస వేతనం రూ.30 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫార్మసిస్టుల ఉద్యోగ భద్రత, వేతన భద్రత కోసం ప్రత్యేక నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ఫార్మసీ విద్యార్హత కలిగిన యువతకు న్యాయం చేయడంతో పాటు, ప్రజలకు సురక్షితమైన ఔషధ సేవలు అందించాలంటే అర్హత లేని వ్యక్తులతో మందుల విక్రయాలను నిరోధించాలని ఆయన కోరారు. ఫార్మసిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం, డ్రగ్ కంట్రోల్ విభాగం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అజిత్ కుమార్ గట్టు విజ్ఞప్తి చేశారు

# రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మంచి కమ్యూనిస్టు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము**



**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, వ్యవసాయ రంగంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అఖిల భారత కిసాన్ సభ మాజీ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి పట్ల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సంతాపాన్ని తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మల్లారెడ్డి మరణం రైతాంగ, వ్యవసాయ కార్మిక, గ్రామీణ శ్రామిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంపై శాస్త్రీయ అవగాహనతో పాటు, గ్రామీణ ప్రజల జీవితాలతో మమేకమై పనిచేసిన మంచి కమ్యూనిస్టుగా కామ్రేడ్ మల్లారెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారని రైతులు,వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదలు, గ్రామీణ శ్రమజీవుల సమస్యలను కేవలం అధ్యయనం చేయడమే కాకుండా వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో వారు జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలో రైతు సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో, రైతాంగ సమస్యలను ప్రజా ఉద్యమాల కేంద్రంగా తీసుకు రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. భూమి, సాగునీరు, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణాభివృద్ధి, పేదలు, భూమిలేని ప్రజల హక్కులు వంటి అనేక సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రమజీవుల హక్కుల కోసం సాగిన అనేక ఉద్యమాలకు వారు నాయకత్వం వహించారు. కామ్రేడ్ మల్లారెడ్డి జీవితం కమ్యూనిస్టు సిద్ధాంతంపై నిబద్ధత, రైతాంగం, వ్యవసాయ కార్మికుల పట్ల అంకితభావం, ప్రజా ఉద్యమాల పట్ల విశ్వాసం కలిగిన జీవితంవారిది. ఆయన చూపిన మార్గం, ఆయన రచనలు, ఆయన పోరాట అనుభవాలు భవిష్యత్ తరాల కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తాయాని వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మధుమేహ సంబంధిత కంటి వ్యాధుల గుర్తింపుపై ఏఐ పరిశోధనకు పీహెచ్.డీ



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 24 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని జి.కార్తీక డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డయాబెటిక్ రెటినోపతి, మధుమేహ సంబంధిత కంటి వ్యాధుల స్వయంచాలక గుర్తింపు, వర్గీకరణ కోసం డీప్ లెర్నింగ్, ట్రాన్స్ ఫార్మర్-ఆధారిత ఫ్రేమ్ వర్కుల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, ఫండస్ చిత్రాల నుంచి రెటీనా వ్యాధులను కచ్చితంగా, సమర్థవంతంగా నిర్ధారించడానికి, డీప్ లెర్నింగ్, విజన్ ట్రాన్స్ ఫార్మర్స్, జెనరేటివ్ అడ్వర్సేరియల్ నెట్ వర్కులను ( జి ఏ ఎన్ ఎస్ ) ఉపయోగించి అధునాతన కృత్రిమ మేధస్సు నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. ఈ పరిశోధన, కృత్రిమ రెటీనా డేటాసెట్లను రూపొందించడానికి, వ్యాధి నిర్ధారణ కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, వ్యాధి తీవ్రతను వర్గీకరించడానికి వినూత్నమైన ఏఐ-ఆధారిత ఫ్రేమ్ వర్కులను పరిచయం చేసినట్టు వివరించారు. ప్రతిపాదిత ఈ వ్యవస్థ, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో, నేత్ర వైద్యులకు ముందస్తు రోగ నిర్ధారణలో సహాయపడటానికి, రోగ నిర్ధారణ పనిభారాన్ని తగ్గించడానికి, పెద్దయెత్తున మధుమేహ నేత్ర పరీక్షలను సులభతరం చేయడానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. డాక్టర్ కార్తీక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జనప్రియ మహానగర్‌లో బోర్ వాటర్ సమస్యకు పరిష్కారం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 24 న్యూస్**
బడంపేట సర్కిల్ పరిధిలోని ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్ జనప్రియ మహానగర్‌లో గత కొన్ని రోజులుగా నెలకొన్న బోర్ వాటర్ సమస్యకు పరిష్కారం లభించింది.బోర్ వాటర్ లైన్‌మ్యాన్ సమస్యపై స్థానిక నివాసులతో కలిసి గతంలో బడంపేట డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో, సోమవారం బడంపేట సర్కిల్ కార్యాలయం సమీపంలో స్థానికులు ధర్నా నిర్వహించారు.దీనిపై స్పందించిన +ఎవీజ డిప్యూటీ కమిషనర్, ఎవీఔూదీ అధికారులు పరస్పరం చర్చించి సమస్యను అదే రోజు పరిష్కరించారు. అంతేకాకుండా జనప్రియ మహానగర్‌కు బోర్ వాటర్ లైన్‌మ్యాన్‌ను పర్మినెంట్‌గా కేటాయించారు.సమస్యను పరిష్కరించి శాశ్వత లైన్‌మ్యాన్‌ను కేటాయించిన +ఎవీజ డిప్యూటీ కమిషనర్, ఎవీఔూదీ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన పోలీసు సిబ్బందికి కూడా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొని స్థానికుల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన మాజీ కార్పొరేటర్ శ్రీమతి పి. విజయలక్ష్మి రాజుకు, అలాగే పాల్గొన్న స్థానిక నివాసులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పోరాడుతాం" అని వారు పేర్కొన్నారు.




# గణేష్, దుర్గామాత మండపాలకు ఉచిత కరెంటు ఇవ్వాలి

**-అధికారులకు వినతి పత్రం అందించిన బజరంగ్ సభ్యులు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 24 :**
ఆర్మూర్ పట్టణంలోని విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ నగర శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ప్రజావాణి లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గణేష్ ఉత్సవాలు దుర్గ మాత మండపాలకు అనింటికీ ఉచిత కరెంట్ ఇవ్వాలని కోరడమైనది. ఎలక్ట్రిసిటీ అధికారులు అనవసరంగా మండపం నిర్వాహకులకు వేధించడం చెయ్యొద్దని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని చెప్పడం జరిగింది. అంతే కాకుండా రోడ్లపై గుంతలు ఏర్పడకుండా మరమ్మతులు చేయాలని విద్యుత్ అంతరాయం, విద్యుత్ షాట్ సర్క్యూట్ కాకుండా సిబ్బందిని నియమించాలని, నిమర్జనం సమయంలో దోభిఘాట్ రోడ్డు నుండి గుండ్ల చెరువు వరకు సరైన లైటింగ్ సదుపాయాలు, మున్సిపాలిటీ నుండి క్రేన్ లను అందుబాటులో ఉంచాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క ప్రముఖ్ మరియు ఆర్మూర్ నగర ప్రభారీ అల్జపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, ఉపాధ్యక్షులు ప్రేమ్, సత్సంగ్ ప్రముఖ్ సచిన్, బజరంగ్ దళ్ సప్తహిక్ మిలన్ అరవింద్, బలోపాసన సాయి, ప్రచార ప్రముఖ్ అనురాగ్, రిషి, లింబాద్రి, శంకర్, మణికంఠ, నిఖిల్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధుమేహ సంబంధిత కంటి వ్యాధుల గుర్తింపుపై ఏఐ పరిశోధనకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్టు 24 :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని జి.కార్తీక డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డయాబెటిక్ రెటినోపతి, మధుమేహ సంబంధిత కంటి వ్యాధుల స్వయంచాలక గుర్తింపు, వర్గీకరణ కోసం డీప్ లెర్నింగ్, ట్రాన్స్ ఫార్మర్-ఆధారిత ఫ్రేమ్ వర్కుల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, ఫండస్ చిత్రాల నుంచి రెటీనా వ్యాధులను కచ్చితంగా, సమర్థవంతంగా నిర్ధారించడానికి, డీప్ లెర్నింగ్, విజన్ ట్రాన్స్ ఫార్మర్స్, జెనరేటివ్ అడ్వర్సేరియల్ నెట్ వర్కులను ( జి ఏ ఎన్ ఎస్ ) ఉపయోగించి అధునాతన కృత్రిమ మేధస్సు నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. ఈ పరిశోధన, కృత్రిమ రెటీనా డేటాసెట్లను రూపొందించడానికి, వ్యాధి నిర్ధారణ కచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి, వ్యాధి తీవ్రతను వర్గీకరించడానికి వినూత్నమైన ఏఐ-ఆధారిత ఫ్రేమ్ వర్కులను పరిచయం చేసినట్టు వివరించారు. ప్రతిపాదిత ఈ వ్యవస్థ, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో, నేత్ర వైద్యులకు ముందస్తు రోగ నిర్ధారణలో సహాయపడటానికి, రోగ నిర్ధారణ పనిభారాన్ని తగ్గించడానికి, పెద్దయెత్తున మధుమేహ నేత్ర పరీక్షలను సులభతరం చేయడానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. డాక్టర్ కార్తీక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# బులెట్ ట్రైన్ కోదాడ మీద నుండి వెళ్లాల్సిందే!

**పాత అన్లైట్ ప్రకారమే నిర్ణయం తీసుకోవాలి-భావితరాల ప్రయోజనాలకు ట్రైన్ అవసరం**

**దశలవారీగా ఉద్యమించేందుకు సన్నాహాలు-ట్రైన్ సాధనకు అఖిలపక్ష నిర్ణయం**




**కోదాడ, ఆగస్టు 24 (మీడియా టుడే)-:** కోదాడ మీదుగా హైదరాబాద్.. అమరావతి.. చెన్నై ప్రతిపాదిత హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ కొనసాగాలి.. తొలుత ప్రతిపాదన ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని.. ఎట్టి పరిస్థితిలో చౌటుప్పల్ సూర్యాపేట కోదాడ మీద గా బుల్లెట్ ట్రైన్ వెళ్లాల్సిందేనని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు.. ఈ మేరకు సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సామూహిక సన్నాహక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.. సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ భావితరాల ప్రయోజనాల కోసం హైదరాబాదు నుండి సూర్యాపేట కోదాడ మీదుగా రైల్వే లైన్ అవసరమని పేర్కొన్నారు... 65 జాతీయ రహదారి పై ప్రమాదాలతో వందల మంది ప్రాణాలు కోల్పోయారని ట్రైన్ తో ఈ ఇబ్బంది కలుగుతుందని, దీంతోపాటు పారిశ్రామికంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందేందుకు రైల్వే లైన్ ఉపకరిస్తుందన్నారు.. దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ నుండి రైలు రాకపోకలు అవసరమన్నారు.. ఇక్కడి ప్రజల ఉన్నత భవిష్యత్తు కోసం రైల్వే శాఖ రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇది కోదాడ ప్రాంత ప్రజల అభిప్రాయం అన్నారు.. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కలిసి వస్తున్న రాజకీయ పార్టీలను నాయకులకు వ్యాపార ఉద్యోగ స్వచ్ఛంద సంస్థల బాధ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని సిపిఎం సిపిఐ కాంగ్రెస్ బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులు ములకలపల్లి రాములు బెజవాడ వెంకటేశ్వర్లు మేకల శ్రీనివాస్ వెంపటి వెంకటేశ్వరరావు చింతలపాటి శ్రీనివాసరావు కనగాల నారాయణ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాట్లాడుతూ ట్రైన్ సాధనకు దశల వారి ఉద్యమాలు నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే తరాలకు ఉపాధి పరిశ్రమలు, వ్యాపార రంగాలఅభివృద్ధి కి రైలు సౌకర్యం అవసరమన్నారు ఐక్య ఉద్యమాలతోనే సాధ్యమని సమిష్టిగా కలిసి వస్తామని వారు పేర్కొన్నారు.. ఈ సమావేశంలో నాయకులు సత్య బాబు పిల్లుట్ల శ్రీనివాస్ కరీముల్లా బాబా ముత్యాలు హుస్సేన్ రామ నరసయ్య కోటయ్య నరసింహారావు పార్టీల నాయకులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ స్వచ్ఛంద సంస్థల కుల సంఘాల బాధ్యులు పట్టణ పౌరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులందరికీ కార్డులు అందేలా కృషి -లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచులు**



**మర్కూక్ ఆగష్టు 24 మీడియా టూ డే** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మర్కుక్ మండల కేంద్రంలోని మర్క్యూక్ శివార్ వెంకటాపూర్ ఎర్రవల్లి గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించారు.మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి రాణి మల్లేశం లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం సహా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సత్తమ్మ పర్వతలు, అనిల్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు నవ్య వాణి డీలర్లు నాయకులు బిక్షపతి స్వామి శ్రీశైలం జామిందర్, రాజు, దయానంద్,శ్యామ్, ఎర్రయ్య,సతీష్, మల్లేశం కర్ణాకర్,కృష్ణ,యాదగిరి మాదరి మహిళా లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కకి ముఖ్యమైన మూలకాలతోనే మంచి దిగుబడి

**రైతులకు మనిషి శరీరం ఉదాహరణతో ఆకట్టుకునే అవగాహన కల్పించిన సంతోష్**



అధిక యూరియా వాడకం పంటకు చేటు మానవ శరీరానికి పోషకాలలాగే మొక్కలకూ 16 రకాల పోషకాలు అవసరంకంగ్టి మండల పరిధిలోని బీమ్ర రెవెన్యూ గ్రామంలో సోమవారం నాడు రైతులకు "పత్తి పంటలో సమగ్ర పోషక యాజమాన్యం"పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణులు రైతులతో మాట్లాడుతూ, ప్రస్తుతం లభ్యత, తక్కువ ధర కారణంతో రైతులు అధిక మొత్తంలో యూరియాను (నత్రజని) పత్తి పంటకు వినియోగిస్తున్నారని, ఇది పంట ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒకే రకమైన ఎరువును వాడటం వల్ల కాండం బలహీనపడి, పురుగులు మరియు తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని హెచ్చరించారు.మానవ శరీర ఉదాహరణతో అవగాహన:రైతులకు సులభంగా అర్థమయ్యేలా మానవ శరీర పోషకాలతో పోల్చి వివరించారు. "మనిషి శరీరంలో ఎముకలు దృఢంగా ఉండటానికి క్యాల్షియం ఎంత అవసరమో, వైద్యులు మన అవసరానికి తగినట్లు విటమిన్లు, క్యాల్షియం టాబ్లెట్లు ఎలా సూచిస్తారో... అలాగే మొక్కల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మొత్తం 16 రకాల మూలకాలు (ఎసెన్షియల్ న్యూట్రియంట్స్) అవసరమవుతాయి" అని పేర్కొన్నారు.వివిధ దశల్లో పోషకాల ప్రాధాన్యత:పంట పెరిగే ప్రతి దశలో వేర్వేరు మూలకాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు: లి వేరు వ్యవస్థ బలపడటానికి: ఫాస్ఫరస్ (భాస్వరం) వంటి మూలకాలు ఎంతో అవసరం. లి మొక్క ఎదుగుదలకు: తగినంత నత్రజని తోడ్పడుతుంది. లి పూత, కాత పటిష్టతకు: పొటాషియం, బోరాన్ మరియు ఇతర సూక్ష్మ పోషకాలు (మల్టీ న్యూట్రియంట్స్) అత్యంత కీలకం.పంటకు ఏ దశలో ఏ పోషకం కావాలో గుర్తించి సమగ్ర యాజమాన్యాన్ని పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడి మరియు అధిక నికర లాభాలు సాధించవచ్చని స్పష్టం చేశారు. మట్టి పరీక్ష నివేదికల ఆధారంగా ఎరువులను వాడాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# శాసనసభ ఎస్సీ కులాల సంక్షేమ కమిటీ తొలి భేటీ



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 24 :** దళితుల సంక్షేమంపై చర్చహైదరాబాద్ లోని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్ అసెంబ్లీ భవనంలో సోమవారం షెడ్యూల్ కులాల సంక్షేమ కమిటీ తొలి సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు తర్వాత సంక్షేమ పథకాల ప్రభావంపై సమీక్ష చేపట్టాలని సభ్యులు సూచించారు. ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, ఉపాధి, గృహ, భూ పంపిణీ, ఆర్థిక అభివృద్ధి పథకాల అమలుపై చర్చ జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సమావేశం అభిప్రాయపడింది. ఎస్సీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, విద్యా అవకాశాలు, ఉపాధి కల్పన వంటి అంశాలపై జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించాలని సమావేశం ప్రతిపాదించింది. ప్రభుత్వ శాఖల అధికారులు, సంక్షేమ శాఖల నుంచి సమగ్ర వివరాలు తీసుకుని, అవసరమైతే జిల్లాల పర్యటనలు చేపట్టాలని సభ్యులు కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, ఎడ్మ బొజ్జు, కేఆర్ నాగరాజు, కె.మాణిక్ రావు, విజయుడు, కౌన్సిల్ సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్యతోపాటు ఆయా సభల అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ సీతారాములు



**నేలకొండపల్లి ఆగస్టు 24 మీడియా టుడే ప్రతినిధి** నేలకొండపల్లి మండల పరిధిలోని కొత్త కొత్తూరుపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ కళావతి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారిఎర్రయ్య, హాజరై లబ్ధిదారులకు డిజిటల్ కార్డులు అందజేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ రాధాకృష్ణ, నెలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: ఆగస్టు 24** ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 75 దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సారంపల్లి మల్లారెడ్డికి విప్లవ జోహార్లు అర్పించినగుడవర్తి



**నేలకొండపల్లి ఆగస్టు 24 మీడియా టుడే ప్రతినిధి** సిపిఎం సీనియర్ నాయకుడు రైతు సంఘం అఖిలభారత నాయకుడు.కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సోమవారంఉదయం 3 గంటలకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త విన్న స్థానిక సిపిఎం పార్టీ నాయకులు. నేలకొండపల్లిలో నిపార్టీకార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం సిపిఎం మండల పార్టీ తరఫున ఆయన చిత్రపటానికి పూలమాల వేసివిప్లవ జోహార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులుగుడవర్తినాగేశ్వరరావు. ఏటుకూరి రామారావు. అబ్దుల్. పగిడికత్తుల నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ లో 46 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 24:** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నాచారం 21 డివిజన్ రామ్ రెడ్డి నగర్ కాలనీలో 30 లక్షల రూపాయలు వ్యాయామంతో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణం మరియు అంగన్వాడి నూతన నిర్మాణాని16 లక్షల రూపాయలు గల స్థలాలకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ మేడల మల్లికార్జున్ పోగుల వెంకటరమణారెడ్డి టేకపల్లి రామచందర్ దయా గౌడ్ కట్ట బుచ్చన్న బొడ్డు శివ అద్వైత దాసరి కరణ శ్రీధర్ జిమ్ లడ్డు శివ ఎండి ఖాదర్ యూసుఫ్ బాయ్ తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మక తోనే సాంకేతిక అభివృద్ధి

### యువ శాస్త్రవేత్త రాష్ట్రపతి అవార్డు గ్రహీత దీపక్ రెడ్డి




విద్యార్థుల్లో సృజనాత్మకత దాగి ఉంటుందని దానిని సాంకేతికకతో జోడించి నూతన ఆవిష్కరణలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహించాలని యువ శాస్త్రవేత్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దీపక్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి శాస్త్ర సాంకేతిక విషయాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్ముల ప్రాంతమైన బోరంచలో పుట్టి తన ఆలోచనలతో నిరంతరము సాంకేతిక విద్య వైపున దృష్టి పెట్టానని అన్నారు. ఇటీవల తాను రూపొందించిన గ్రాస్ రూట్ ఇన్నోవేషన్ రుద్ర ఫర్ అగ్రికల్చరల్ యూజర్ పంట పొలాలలోని రాళ్లు ఏరే యంత్రాన్ని వారం కృతం ఢిల్లీలో అటల్ ఇన్నోవేషన్ మిషన్ వారు నిర్వహించిన గ్రాస్ రూట్ ఇన్నోవేషన్ అవార్డ్స్ రాష్ట్రపతి భవన్ లో ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగిందన్నారు . ఈ యంత్ర వివారాలను రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము తెలుసుకుని అభినందించిందన్నారు. రాబోవు రోజుల్లో విద్యార్థులు కూడా తమ సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు చేపట్టి భారత కీర్తిని చాటాలన్నారు . ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అశోక్ గౌడ్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, రాజయ్య, హమీద్, ధన్సింగ్, సునంద ఆధ్వర్యంలో దీపక్ రెడ్డిని సన్మానించారు.

# వన మహోత్సవ లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 24**

రేపు జిల్లావ్యాప్తంగా భారీగా మొక్కల నాటే కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలి : అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అటవీ శాఖ అధికారి రేవంత్ పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25వ తేదీన వన మహోత్సవంలో భాగంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కల నాటే కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు. రేపు జిల్లావ్యాప్తంగా భారీగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : అదనపు కలెక్టర్ వీసీ అనంతరం జిల్లా అధికారులతో ఆన్లైన్ ద్వారా సమావేశమైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మంత్రి సూచనల మేరకు వనపర్తి జిల్లాలో రేపు భారీ స్థాయిలో సామూహిక మొక్కల నాటే కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమంలో ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. వన మహోత్సవంలో జిల్లాకు నిర్దేశించిన మిగిలిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా శాఖల వారీగా కార్యాచరణ రూపొందించి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వనపర్తి జిల్లాకు వన మహోత్సవం కింద 17 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు 70 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లా జనగణన హ్యాండ్ డిసిహెచ్‌బి తయారీకి శాఖల వారీగా పూర్తి వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి

**డీసీహెచ్‌బీ తయారీలో ఖచ్చితత్వం, సమన్వయం అత్యంత కీలకం: కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే భారీ మొక్కల నాటే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 24**

జిల్లా జనగణన హ్యాండ్ బుక్ తయారీకి డి సి హెచ్ బి సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా రెండు రోజుల్లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో డీసీహెచ్‌బీ తయారీతో పాటు వన మహోత్సవం కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో డీసీహెచ్‌బీ తయారీ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని, జిల్లాకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను అవసరమైన రికార్డుల ఆధారంగా సేకరించి, ప్రొఫార్మాలో పూర్తిగా నమోదు చేసి నిర్దేశిత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డీసీహెచ్‌బీ తయారీలో ప్రతి శాఖ అందించే సమాచారం కీలకమైనదని, వివరాల సేకరణ, నమోదు, సమర్పణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, రెండు రోజుల్లోగా పూర్తి డేటాను అందజేయాలని ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలిజిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సెప్టెంబర్ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, లక్ష్యాల సాధనపై సమీక్షిస్తూ, ఏ శాఖకు కేటాయించిన లక్ష్యాలు కూడా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, మొక్కల నాటే కార్యక్రమాలను వేగవంతం చేయాలని, నాటిన మొక్కల సంరక్షణకు కూడా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆగస్టు 25న భారీ మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిఆగస్టు 25న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న భారీ మొక్కల నాటే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు



పెద్ద సంఖ్యలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని, నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, అటవీ శాఖ అధికారి రేవంత్, జెడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యం

## ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 24**

ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఎస్పీ ఆదేశం ప్రజావాణిలో 12 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీప్రజావాణి ద్వారా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని చట్టపరమైన పరిధిలో సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం అందించేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలతో వచ్చిన 12 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విని, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్లలో నమోదైన కేసుల దర్యాప్తులో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం కలిగించేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అధికారులకు సూచించారు.

**ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 12 ఫిర్యాదులు**

- 09 -- భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు-
02 -- పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు-
01 -- భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి



౹5:04 జూఎ, 24/8/2026౹ ం91 99893 94938: 25న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- 33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా 5 గంటల పాటు విద్యుత్ నిలిపివేత**

ఉప్పల్, ఆగస్టు 24 (మీడియా టుడే ప్రతినిధి): 33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా ఆగస్టు 25న మంగళవారం బాలాజీ హిల్స్, హేమానగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ అంతరాయం కారణంగా సాయిభవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్, వాసవి నగర్, సప్తగిరి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్ తదితర ప్రాంతాలపై ప్రభావం పడనుంది. ఆయా ప్రాంతాల వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ వరకు ప్రజలు సహకరించాలని కోరారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఏఈ/ఆపరేషన్/చిల్కానగర్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# 22ఏ నిషేధిత భూముల నుంచి పట్టా భూములను తొలగించాలి

## -మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 24 :**

రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తూ పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం సరికాదని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. భూ బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ తదితర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని 22ఏ సెక్షన్ ఉద్దేశించబడిందన్నారు. అయితే ఆ నిబంధనలను ఆధారంగా చేసుకుని ప్రైవేటు పట్టా భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 22ఏ 2 నిబంధనల ప్రకారం నిషేధిత జాబితాలో భూములను చేర్చే ప్రక్రియను చట్టబద్ధంగా చేపట్టాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేవలం తహసీల్దార్, ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలోనే సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో చేర్చడం సాధ్యం కాదని, ప్రభుత్వ స్థాయిలో నిర్దేశిత ప్రక్రియను పాటించాల్సి ఉంటుందని అన్నారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూముల విషయంలో భూ యజమానులకు న్యాయం జరిగేలా సమగ్రంగా పరిశీలించాలని కోరారు. ప్రైవేటు పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చే విషయంలో చట్టపరమైన ప్రక్రియను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 22ఏ సెక్షన్‌ను రాజకీయ ప్రయోజనాలు, అవినీతికి వేదికగా మార్చిందని ఆయన ఆరోపించారు. పట్టాదారులకు సరైన నోటీసులు ఇవ్వకుండా, నిర్దేశిత ప్రక్రియను పాటించకుండా వేలాది ఎకరాల భూములు, వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని విమర్శించారు. ఊర్లకు ఊర్లే నిషేధిత జాబితాలో. కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని రేకుర్తి, కొత్తయాస్వాడ, విద్యానగర్, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పట్టా భూములు 22ఏ జాబితాలోకి వెళ్లాయని గంగుల కమలాకర్ తెలిపారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి ప్రాంతాల్లో 22ఏ కారణంగా వేలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఇటీవల వచ్చిన నివేదికలు కూడా పేర్కొంటున్నాయన్నారు గ్రామపంచాయతీ, మున్సిపల్ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారు, ఏళ్ల తరబడి భూములను అనుభవిస్తున్న పట్టాదారులు సైతం ఇప్పుడు వాటిని విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్య, వైద్యం, వివాహాలు, కుటుంబ అవసరాల కోసం భూములను విక్రయించుకోవాల్సిన సమయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధితులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భూముల రికార్డుల విషయంలో ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించి స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఒకవైపు అర్హత కలిగిన పట్టా భూములను 22ఏ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, మరోవైపు ప్రభుత్వ ప్రయోజనాల కోసం సేకరించిన భూముల రికార్డులు సరిచేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి రాజీనామా చేయాలిరాష్ట్రవ్యాప్తంగా 22ఏ సెక్షన్ దుర్వినియోగంపై నైతిక బాధ్యత వహించి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలని గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలోని రేకుర్తి, కొత్తయాస్వాడ, విద్యానగర్, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో నిషేధిత జాబితాలో చేర్చిన అర్హత కలిగిన పట్టా భూములను వెంటనే 22ఏ నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని గంగుల కమలాకర్ హెచ్చరించారు. అవసరమైతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి 'చలో సెక్రటేరియట్' కార్యక్రమానికి పిలుపునిస్తామని స్పష్టం చేశారు. భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, టిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, పలువురు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు,భూ బాధితులు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలమేకలపెంపకదారులసంఘంరాష్ట్ర కమిటీసభ్యుడిగా ఎడ్ల తిరపారావు



**నేలకొండపల్లి ఆగస్టు 24 మీడియా టుడే ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 22.23.24.వ తేదీలలో మేడ్చల్ జిల్లామల్కాజ్గిరి. జి బి గార్డెన్లో జరిగాయి. సోమవారం రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల తిరపారావుని రాష్ట్ర కమిటీ సభ్యుడిగాఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరపారావు ఎంపిక పట్ల. సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు. డి వై ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు. సిపిఎం పార్టీ నాయకులు గడుపూడి వెంకటేశ్వర్లు(సాములు) బొడ్డు బాబురావు (మైకుబాబు) జోగుపర్తి గోవిందయ్య. పాపినేని వెంకటేశ్వర్లు(బాబు) తదితరులుహర్షం వ్యక్తం చేశారు.

# 25న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- 33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా**

**5 గంటల పాటు విద్యుత్ నిలిపివేత**

**ఉప్పల్, ఆగస్టు 24 (మీడియా టుడే ప్రతినిధి):**

33 కేవీ టవర్ ఏర్పాటు పనుల కారణంగా ఆగస్టు 25న మంగళవారం బాలాజీ హిల్స్, హేమానగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ అంతరాయం కారణంగా సాయిభవాని నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్, వాసవి నగర్, సప్తగిరి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్ తదితర ప్రాంతాలపై ప్రభావం పడనుంది. ఆయా ప్రాంతాల వినియోగదారులు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ వరకు ప్రజలు సహకరించాలని కోరారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఏఈ/ఆపరేషన్/చిల్కానగర్ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. 0

## క్రీడాభిమానులతో ముఖాముఖి కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 24:రామన్నపేట,ప్రతినిధి**



ఈనెల 29వ తేదీన హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించుకునే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే విద్యార్థులతో, క్రీడాకారులతో, క్రీడాభిమానులతో ముఖాముఖి కార్యక్రమం ఈనెల 27వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఆన్ లైన్ లో ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొనాలని తెలియజేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులందరికీ కార్డులు అందేలా కృషి**

**లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచులు**



**మర్క్యూక్ ఆగష్టు 24మీడియా టూ డే**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మర్కుక్ మండల కేందంలోని మర్క్యూక్ శివార్ వెంకటాపూర్ ఎర్రవల్లి నర్సన్నపేట గ్రామలలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించారు.మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి కవిత రాంమోహన్ రెడ్డి రాణి మల్లేశం బాల్ నర్సయ్య లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకుకృషిచేస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు.రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం సహా అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యమన్నారు .ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాం రెడ్డి జి పి ఓ మన్నె ప్రకాష్, బాలయ్య,వార్డు సభ్యులు,సత్తమ్మ పర్వతలు, అనిల్ కానుగంటి మహిపాల్ రెడ్డి, బాబు, నరేష్ మాందాల సప్న లలిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు నవ్య, వాణి, సతీష్,డీలర్లు నాయకులు బిక్షపతి స్వామి శ్రీశైలం జామిందర్, రాజు, దయానంద్,శ్యామ్, ఎర్రయ్య,సతీష్, మల్లేశం కర్ణాకర్,కృష్ణ,యాదగిరి మాదరి మహిళా లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించే భవనాలపై కఠిన కూల్చివేత చర్యలు చేపట్టిన సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై సీఎంసీ చర్యలను ముమ్మరం చేసింది**




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 25:**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఈరోజు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న 38 అనధికార భవనాలను గుర్తించాయి.లివాటి వివరాలు (1): 28 ఖజ నోటీసులు జారీ(2): 1 భవనం స్వాధీనం(3): 9 భవనాలు కూల్చివేతలిఈ కింది అక్రమ నిర్మాణాల మీద చర్యలకు దృష్టి సారించింది:లి(1): 75 చదరపు గజాల లోపు ప్లాట్లు: 7 మీటర్లకు మించిన ఎత్తు ఉన్న నిర్మాణాలు.(2): 75 చదరపు గజాల పైబడిన ప్లాట్లు: ఎత్తుతో సంబంధం లేకుండా, భవన స్మాణ అనుమతి లేకుండా చేసిన నిర్మాణాలు.పౌరుల ఫిర్యాదుల ద్వారా, అలాగే స్వచ్ఛంద క్షేత్ర తనిఖీల ద్వారా కేసులను గుర్తిస్తున్నారు. అమలు చర్యలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నారు.

## విద్యార్థులకు ఉచిత బ్యాగులు, షూ పంపిణీ




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 24)**

మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడిన బ్యాగులు షూ పంపిణీ కార్యక్రమం శ్రీలతా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి ఆటలు కచ్చితంగా చేస్తూ వాటిని ఆడడానికి షూ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నిరంతరం కళాశాలకు వచ్చే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకొని వారు పుస్తకాలు రోజు కళాశాలకు తీసుకురావడానికి మంచి బ్యాగులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులు వీటన్నిటిని ఉపయోగించుకుని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటూ మంచి విద్యను పెంపొందించుకోవాలని దాని ద్వారా కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతూ కళాశాలకు తల్లిదండ్రులకు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారూ.బ్యాగులు షూ అందుకున్న విద్యార్థులు చాలా ఆనందశీతో పొంగిపోయారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు రామాంజనేయులు గౌడ్ భాగ్యలక్ష్మి గోవర్ధన్ రెడ్డి శ్రీకాంత్ సుధాకర్ మాధురి రంగస్వామి కమలహాసన్ ఇష్తికర్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను, రేషన్ పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24):**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ తీరును జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. మొదట బల్మూరు మండల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. సంబంధిత అధికారులు, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీని నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు సమాచారం అందేలా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటర్ విధిగా తమకు సంబంధించిన పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అనంతరం ఆ ధ్రువపత్రాలను విధిగా ఎన్నికల సంఘం వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ బిఎల్ఓ లను ఆదేశించారు.అనంతరం అచ్చంపేట పట్టణంలోని 12వ నంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రేషన్ దుకాణంలో సరుకుల నిల్వలు, పంపిణీ ప్రక్రియ, లబ్ధిదారులకు అందుతున్న రేషన్ వివరాలను పరిశీలించారు.ముఖ్యంగా మూడు నెలలకు సంబంధించిన రేషన్ పంపిణీ ప్రక్రియపై అధికారులను, రేషన్ డీలర్‌ను ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు రేషన్ అందించారు, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను తెలుసుకున్నారు .రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు రేషన్ పంపిణీని సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, ఆయా మండలాల తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## గాంధీ భవన్‌లో సచిన్ సవంత్‌తో తోపాజి అనంతకిషన్ ముఖాముఖి

**పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా**

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో ఆగస్టు 24.**

గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్‌తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎస్ఐఆర్ తదితర అంశాలపై సచిన్ సవంత్ ఆరా తీసినట్లు అనంతకిషన్ తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలకు ఏ మేరకు చేరుతున్నాయి, వాటిపై ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అప్పగించిన కార్యక్రమాలను ఎంతవరకు పూర్తి చేశారు వంటి అంశాలను సచిన్ సవంత్ అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ ప్రస్థానం, ఇప్పటివరకు నిర్వహించిన వివిధ బాధ్యతలు, చేపట్టిన పదవులు, పార్టీ బలోపేతం కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి కూడా సచిన్ సవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారని అనంతకిషన్ వెల్లడించారు. సచిన్ సవంత్ అడిగిన అన్ని అంశాలకు తాను స్పష్టంగా సమాధానాలు ఇచ్చినట్లు అనంతకిషన్ తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు--కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై కూడా



సమావేశంలో చర్చ జరిగినట్లు అనంతకిషన్ తెలిపారు .పార్టీ కార్యక్రమాలపై సమీక్షతో పాటు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ఏఐటీయూసీ చలో కరీంనగర్ గోడపత్రిక విడుదల




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24):**

ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభల సెప్టెంబర్,6,7,8 తేదీలలో జరిగే మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ సోమవారం గోడపత్రికలను విడుదల చేశారు. చలో కరీంనగర్ కదలిరా కార్మిక, హక్కులకై పోరాడుదాం, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్ పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో స్టాండ్ దగ్గర ఆటో కార్మికులతో వాల్ పోస్టర్లను రిలీజ్ చేసిన మారేడు శివశంకర్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2026 సెప్టెంబర్ 6 తారీఖున మహా కార్మిక ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని, నాగర్ కర్నూల్ జిల్లా నుండి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని అదేవిధంగా సెప్టెంబర్ 7, 8 తేదీలలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర ప్రతినిధుల మహాసభ ఉంటుంది, దాదాపు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారు, 1920లో అక్టోబర్ 31న ఏఐటీయూసీ ఆవిర్భవించి పొత్తిళ్లలోనే అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడి భారతదేశ స్వతంత్రం కోసం ఏఐటీయూసీ పోరాటంలో పాల్గొన్నది, స్వతంత్రానికి పూర్వం అనేక కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని. ఏఐటిసి నాయకత్వను, 1886లో అమెరికా నగరంలో 8 గంటల పని దినానికై పోరాటం నిర్వహిస్తే పోలీసుల కాల్పుల్లో కార్మికులు చనిపోవడం జరిగింది, ఆ కార్మికుడు మరణిస్తున్న క్రమంలో ఏరులై పారుతున్న రక్తాన్ని తన అంగిని తీసి రక్తంలో అది, రేపు భవిష్యత్తుకు కార్మికులకు జెండా ఇదే ఎర్రజెండాని పిలుపునిచ్చారు, ఆనాటి నుండి 8గంటల పని దినం, 8 గంటల వినోదం,8, గంటల విశ్రాంతి, సాగిన పోరాటంలో అమెరికా తలొగ్గి మే 1న కార్మికుల దినోత్సవం గా జరుపుకుంటున్నారని, అనేక చట్టాలు 1952 వరకు కార్మికులు ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని మెడలవంచి 1923లో ప్రమాద నష్టపరియాల చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసుకునే చట్టం, వేతనాల చెల్లింపు చట్టం, 1936 లో పారిశ్రామిక వివాదాల చట్టం, 1947లో కనీస విధానాల చట్టం, 1948లో ఫ్యాక్టరీల చట్టం, ఈఎస్ఐ చట్టం, కార్మిక రాజ్యా బీమా ప్రవిడెంట్ ప్రమాద ఫండ్ చట్టం, 1952 లో ప్రసూతి ప్రయోజనాల చట్టం,1996లో భువన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం, 1976లో సమాన పనికి సమాన వేతనం, వర్కింగ్ జర్నలిజం యూనియన్ యాక్ట్ 1955 వరకు వంటి 44 కార్మిక చట్టాలను పోరాడి సాధించుకున్నది, 1952 వరకు ఏకైక యూనియన్ ఏఐటిసి యూనియన్ నాయకత్వని కార్మిక హక్కులను సాధించుకున్నాం, అని44 కార్మిక చట్టాలను ఇరుతం చట్టాలుగా సవరించి దేశా విదేశీ పెట్టుబడుదాలకు అనుకూలంగా 4 లేబర్ కోడు లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను పాలకులు హరించేస్తున్నారని, మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎన్ని గంటల పని దేనానం పోయి 12 గంటల పని దినానం ప్రవేశ పెడుతున్నది, కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 6 7 8 తేదీలలోజరగబోయే ఏఐటీయూసీరాష్ట్ర 4వ, మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, ఆటో డ్రైవర్లు, ఎండి రజాక్, భీమయ్య బాలస్వామి, సర్దార్, క్విట్, తదితరు ఆటో డ్రైవర్ పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి-బిజెపి లడయి

**హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది -40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది**

**రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 24)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్‌బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ గద్వాల పట్టణంలోని బిజెవైఎం యువ మోర్చా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో హీూాణ కాలేజ్ నుండి క్రిష్ణ వేణి చౌక్,రాజీవ్ మార్గ్, పాత బస్టాండ్ విద్యార్థులతో కలిసి 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' పేరుతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగిం చడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలల యాజమాన్యాలు కూడా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని అన్నారు విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి వారికి పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు విద్యార్థుల




సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా స్వామ్య బద్ధమైన ఆందో ళనలు కొన సాగిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టాన్న,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు, కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు,తిమ్మా రెడ్డి, అప్సర్ పాషా,బిజెవైఎం నాయకులు పాండు, గాంజ సాయి,సతీష్, పవన్,అశోక్, తిరుమల్,శివ వివిధ కళాశాల విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విత్తన సేల్స్ యాప్‌లో రైతుల వివరాల నమోదు తప్పనిసరి

**రూ.500 బోనస్ పొందేందుకు రైతులు నమోదు పూర్తి చేయాలి**

**సెప్టెంబర్ 10లోగా నమోదు పూర్తి చేయాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్.వీరప్ప**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 24)**

జిల్లాలో ఏడు సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతుల వివరాలను సంబంధిత విత్తన డీలర్లు తప్పనిసరిగా విత్తన సేల్స్ యాప్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్.వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు కూడా తమ బాధ్యతగా తాము విత్తనాలు కొనుగోలు చేసిన సంబంధిత డీలర్‌ను సంప్రదించి,తమ వివరాలను విత్తన సేల్స్ యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు.యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే రూ.500 బోనస్ అందుతుందని తెలిపారు.కావున ఏడు సన్న రకాల వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా సంబంధిత విత్తన డీలర్‌ను సంప్రదించి తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని కోరారు.అదేవిధంగా,డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయకుండా సొంత విత్తనాన్ని వినియోగించిన రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి సొంత విత్తన వినియోగానికి సంబంధించిన డిక్లరేషన్ సమర్పించాలని సూచించారు.విత్తన సేల్స్ యాప్‌లో రైతుల వివరాల నమోదు కోసం చివరి తేదీ: సెప్టెంబర్ 10, 2026 తెలిపారు.రైతులందరూ గడువులోగా తమ వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వం అందించే రూ.500 బోనస్‌ను పొందాలని సూచించారు.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో

# గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**

**ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.**

**మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి.**

**జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.**



**ములుగు జిల్లా ఆగస్టు24(మీడియా టుడే)**

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఆర్డీఓ కృష్ణవేణి తో కలిసి ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8, తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.గ్రామ, వార్డు సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు.తేదీ.01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు (లేదా) ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారునోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని తెలిపారు. విచారణకు సంబంధించిన వివరాలతో పాటు ఓటర్లు సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.గ్రామ సభలు, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేసి, సభల ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ.. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పూర్తి చేస్తున్నామని తెలిపారు.ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ములుగు నియోజకవర్గం లో అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సూపరింటెండెంట్, ఎలక్షన్ వింగ్ ఎం.డి. సలీం ఉద్దీన్, నాయబ్ తహసీల్దార్ (ఎలక్షన్) ఎం. నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి సినిమా చూసి కన్నీరు మున్నీరవుతున్న ప్రేక్షకుడు



**ములుగు,ఆగస్టు24(మీడియా టుడే)**

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో తండ్రి--కూతురు అనుబంధం, భక్తి, భావోద్వేగాలను ప్రధానంగా చూపించారు.సినిమాలోని భావోద్వేగ సన్నివేశాలకు ప్రేక్షకులు కంటతడి పెడుతున్నారు. తాజాగా సినిమా చూస్తూ ఓ ప్రేక్షకుడు కన్నీరు పెట్టుకున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్క్రీన్‌పై కనిపించిన తండ్రి--కూతురు భావోద్వేగ సన్నివేశాలు తనను కదిలించడంతో కన్నీళు ఆపుకోలేకపోయినట్లు ఆ దృశ్యం స్పష్టం చేస్తోంది.'ఇరుముడి' సాధారణ మాస్ సినిమాకు భిన్నంగా భావోద్వేగ కుటుంబ కథాంశంతో తెరకెక్కిందని సినీ సమీక్షలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రవితేజ--బేబీ నక్షత్ర మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయిసినిమా చూసి ప్రేక్షకుడి కన్నీరు.. 'ఇరుముడి' భావోద్వేగానికి ఇదే నిదర్శనం అంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన

# బిజెపి చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి



**భూపాలపల్లి / మీడియా టుడే ఆగస్ట్ 24**

భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 22 ఎ నిషేధిత భూముల జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, అక్రమ చేర్పులపై సమగ్ర విచారణ జరిపించి, బాధిత రైతులు, భూ యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో 22(ఎ) నిషేధిత భూముల జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, అక్రమ చేర్పుల వల్ల అనేక మంది రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏళ్ల తరబడి తమ భూములపై హక్కులు ఉన్నప్పటికీ 22(ఎ) జాబితాలో చేర్చడం వల్ల వాటిని విక్రయించలేక, అభివృద్ధి చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు 22(ఎ) జాబితాలో జరిగిన చేర్పులు, తొలగింపులపై సమగ్ర విచారణ జరిపి, గ్రామం, మండలం, సర్వే నంబర్ వారీగా పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరణి, భూ భారతి తదితర డిజిటల్ భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని కోరారు అర్హత లేని భూములను 22(ఎ) జాబితాలో చేర్చినట్లయితే వాటిని వెంటనే గుర్తించి తొలగించాలని, బాధిత రైతులకు న్యాయం చేయాలని కీర్తి రెడ్డి డిమాండ్ చేశారు. భూముల సమస్యను పరిష్కరించడంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు 22(ఎ) భూముల వ్యవహారంలో అక్రమాలు, అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైతుల భూములపై ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భూ హక్కులను కాపాడాలని కోరారు ప్రధాన డిమాండ్లుభూపాలపల్లి జిల్లాలోని 22(ఎ) భూముల పూర్తి జాబితాను బహిర్గతం చేయాలి.గ్రామం--మండలం--సర్వే నంబర్ వారీగా వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.22(ఎ)లో జరిగిన చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి.డిజిటల్ భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలి.తప్పుగా చేర్చిన భూములను గుర్తించి వెంటనే తొలగించాలి బాధిత రైతులు, భూ యజమానులకు న్యాయం చేయాలి అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి 22(ఎ) వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపించాలి ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగంధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు జన్నె మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాడికొండ రవి కిరణ్ పెండ్యాల రాజు రాష్ట్ర జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ హమాలి కార్మికులను ఆర్టీసీ సంస్థ ఉద్యోగులుగా గుర్తించాలి

**పి.సురేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి**




**మహబూబ్‌నగర్. ఆగస్టు24(మీడియా టుడే):-**

ఏఐటియుసి నాలుగో రాష్ట్ర మహాసభల ప్రచార స్టిక్కర్స్ ఆవిష్కరణ.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిధిలో ఏళ్ళ తరబడి పనిచేస్తున్న ఆర్టీసీ హమాలి కార్మికులకు ఆర్టీసీ సంస్థలో ఎలాంటి గుర్తింపు,భద్రత లేదని తక్షణమే ఆర్టీసీ సంస్థ ఉద్యోగులుగా ఆర్టీసీ హమాలీ కార్మికులను గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం మహబూబ్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ కార్గో హమాలి కార్మికుల సమావేశం జరిగింది. అనంతరం సెప్టెంబర్ 6,7,8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభల ప్రచార స్టిక్కర్స్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా.సురేష్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు తగిన కూలి రేట్లు లేక కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ సంస్థలు హమాలి వ్యవస్థను ప్రైవేట్ ఏజెన్సీ గుత్తేదారులకు అప్పజెప్పడం చేత ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ హమాలీ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆర్టీసీ ఆధీనంలో హమాలి వ్యవస్థ ఉన్నప్పుడు 50 కిలోల బరువు వస్తువులకు పది రూపాయలు చెల్లించేదని ప్రైవేట్ ఏజెన్సీలు వచ్చిన తర్వాత హమాలి కూలి రేట్లు నిర్ణయించి అమలు చేయడంలో పారదర్శకత లోపించిందని అన్నారు. పేరుకే ఆర్టీసీ సంస్థని కానీ ఆర్టీసీ హమాలీ కార్మికులకు ఎలాంటి హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా లేవని అన్నారు. కూలి రేట్లు 20 రూపాయలకు పెంచాలని ఏజెన్సీల వ్యవస్థను రద్దు చేయాలని,హామాలి కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వసతి కల్పించాలని, విశ్రాంతి గది కల్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6న చలో కరీంనగర్ కు పెద్ద ఎత్తున కార్మికుల తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఆర్టీసీ డిపో కార్గో హమాలీ కార్మికులు రాములు, ఆంజనేయులు, నరేష్,గిరి,మూర్తి, రవి, సుధీర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళల సర్టిఫికెట్లకు తిప్పలు

**దేవుడు వరమిచ్చినా కరుణించని పూజారి చందన ఒంటరి మహిళల పరిస్థితి**

**సిపిఎం జిల్లా నాయకులుఎంఎ ఇక్బాల్**



**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు**
**ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

ప్రభుత్వం ఇస్తున్న చేయూత పెన్షన్లలో భర్తల అనాధరణకు గురైన ఒంటరి మహిళలకు చేయూత అందించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ వారిని గుర్తించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎమ్మార్వోకి ప్రభుత్వం అప్పజెప్పినప్పటికీ వారికి ఎంక్వయిరీ చేసి సర్టిఫికెట్లు అందించడంలో ఆలేరు రెవెన్యూ కార్యాలయంలో తీవ్ర జాప్యం జరుగుతుంది 15 రోజులుగా కార్యాలయం చుట్టూ తిరిగి తాము రోజు సంపాదించుకునే కూలి కూడ నష్టపోతున్నామని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఒంటరి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వీరి సమస్యను పరిష్కరించి సర్టిఫికెట్లు అందించడంలో రెవెన్యూ అధికారుల స్పందన కరువైందని అన్నారు.ఆగస్టు 31వ తేదీ చివరి గడువు ఉండటంతో సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం ఒంటరి మహిళలకు ఇవ్వదలచిన చేయూత పెన్షన్ ఏ ఒక్క ఒంటరి పెన్షన్ ఒంటరి మహిళకు రాకపోయినా దానికి బాధ్యులు ఆలేరు తహసిల్దార్ అధికారులని ఈ సందర్భంగా ఆయన అన్నారు.చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన ఒంటరి మహిళలకు సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, ఆగస్టు 31 గడువులోగా సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర--ఇందిరా పార్క్ వద్ద జయప్రదం చేయాలి**

**మహాధర్నాను జయప్రదం చేయాలి**




**మీడియా టుడే,ఆగస్టు 24:రామన్నపేట ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్ర,ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామన్నపేట మండలం అంబబాయి గూడెం, గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రామన్నపేట మండలంలో ధర్మారెడ్డి పెల్లి కాలువలను సర్నేని గూడెం వెల్లంకి సిరిపురం కాలువలని వెంటనే బాగు చేసి నిధులు కేటాయించాలి మండలంలో ప్రజల అవసరాలకు సంబంధించిన కాలువలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.భువనగిరి సెంటర్‌లోని వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరా పార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి,అనంతరం ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు,రైతులు, కార్మికులు,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను,ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని వనం ఉపేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు గంగాదేవి అంజయ్య,సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గంగాదేవి మల్లేశం,గంగాదేవి నరసింహ, గంగాదేవి కొండల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

### సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర

### ఇందిరా పార్క్ వద్ద జయప్రదం చేయాలి మహాధర్నాను జయప్రదం చేయాలి




**మీడియా టుడే,ఆగస్టు 24:రామన్నపేట ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్ర,ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు.సోమవారం రామన్నపేట మండలం అంబబాయి గూడెం, గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రామన్నపేట మండలంలో ధర్మారెడ్డి పెల్లి కాలువలను సర్నేని గూడెం వెల్లంకి సిరిపురం కాలువలని వెంటనే బాగు చేసి నిధులు కేటాయించాలి మండలంలో ప్రజల అవసరాలకు సంబంధించిన కాలువలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.భువనగిరి సెంటర్‌లోని వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరా పార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి,అనంతరం ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు,రైతులు, కార్మికులు,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను,ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని వనం ఉపేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు గంగాదేవి అంజయ్య,సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గంగాదేవి మల్లేశం,గంగాదేవి నరసింహ,గంగాదేవి కొండల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా సోమవారం రోజు జహీరాబాద్ ఝురాసం గంలోని ప్రసిద్ధ శ్రీ కేతకీ సంగ మేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆల యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.శ్రీ సంగమేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని బీర్ల ఐలయ్య ఆకాంక్షించారు. ఝురాసంగం కేతకీ సంగమేశ్వర క్షేత్రం "దక్షిణ కాశీ"గా ప్రసిద్ధి చెందిందని, ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ

### ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరపాలి

### బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు: ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డిజిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 24.**

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పాల్గొని ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఒక్కో ఫిర్యాదుదారుడితో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను ఓపికగా విన్నారు. సమస్యలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు, ఇప్పటివరకు పోలీస్‌స్టేషన్ స్థాయిలో తీసుకున్న చర్యలపై ఆరా తీశారు.కొన్ని ఫిర్యాదుల విషయంలో సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై తక్షణమే దృష్టి సారించి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుదారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తమ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల విషయంలో మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి చట్టపరమైన పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ప్రజలకు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారం అందించే దిశగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ఎస్పీ పరితోష్ పంకజ్ స్పష్టం చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై, ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధాని మోదీ ఫోటో ఏర్పాటు చేయాలి

### భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి

### డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 24(మీడియా టుడే న్యూస్ )**

ప్రధానమంత్రి జాతీయ ఆహార భద్రత చట్టం కింద ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన,అంత్యోదయ అన్న యోజన పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం పంపిణీలో భాగంగా, ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఫోటో ఏర్పాటు చేయడంతో పాటు, స్మార్ట్ రేషన్ కార్డులపై కూడా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఫోటో ముద్రించాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన నర్సంపేట ఆర్డీవో ఉమా రాణిని కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా పేద, నిరుపేద కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తూ ఆహార భద్రత కల్పిస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకం గురించి లబ్ధిదారులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధాని మోదీ గారి ఫోటో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే రేషన్ లబ్ధిదారులకు అందించే స్మార్ట్ రేషన్ కార్డులపై కూడా ప్రధాని మోదీ గారి ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని డిమాండ్ చేశారు."సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది" అన్నట్టుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి విమర్శించారు. ఉచిత రేషన్ బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం 83.40 శాతం (5 కేజీల బియ్యం), రాష్ట్ర ప్రభుత్వం 16.60 శాతం (1 కేజీ బియ్యం) అందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పేద ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందించడంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయడంతో పాటు, సంక్షేమ పథకాలపై అవగాహన పెంచేందుకు ప్రతి రేషన్ షాప్ వద్ద ప్రధాని మోదీ గారి ఫోటో ఏర్పాటు చేయడం, స్మార్ట్ రేషన్ కార్డులపై ఫోటో ముద్రించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, రేషన్ షాపుల వద్ద ప్రధాని మోదీ గారి ఫోటో ఏర్పాటు చేయడంతో పాటు, స్మార్ట్ రేషన్ కార్డులపై కూడా ఫోటో ముద్రించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు కోమల్ రెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంక దువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు విగ్నేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నూనె రంజిత్‌తో పాటు పట్టణ, వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రులు

**ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలే కాకుండా, అదనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం**

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 87.53 కోట్ల నిధులతో నిర్మించిన కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను**

**ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు - వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 4,235 ఎకరాలకు సాగునీరు అందించనున్న ప్రాజెక్ట్**

**ప్రాజెక్ట్‌కు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ పేరు పెట్టేందుకు చర్యలు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**యువత మాదకద్రవ్యాల వైపు మళ్ల కుండా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి : రాష్ట్ర అబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 24**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలనే కాకుండా, ఇంకా అదనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సహచర అబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సోమవారం మోటార్లను ఆన్ చేసి ప్రారంభించారు. రూ.87.53 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని 18 తండాల పరిధిలో మొత్తం 4,235 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేయడంతో పాటు చెప్పని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడుతోం దన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు నిర్మించుకునేందుకు పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రాష్ట్రాన్ని గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సుమారు రూ.36 వేల కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈరోజు కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి జిల్లాలో 3384 ఎకరాలకు, నాగర్ కర్నూల్ జిల్లాలో 851 ఎకరాలు కలిపి మొత్తం 4,235 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గిరిజనుల ఆకాంక్ష మేరకు ప్రాజెక్టు పేరును గిరిజనుల ఇష్టదైవం అయిన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా పేరు మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఇదే కాకుండా పాలమూరు ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.

లియువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి--- మంత్రి జూపల్లి

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. సంవత్సరానికి రూ.60 వేల కోట్ల రూపాయలు వడ్డీ కింద చెల్లించాల్సి వస్తుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు.యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

మాట్లాడుతూ.. కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా వనపర్తి జిల్లాలో 3,384 ఎకరాలకు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 851 ఎకరాలకు సాగునీరు అందనుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.87.53 కోట్లు ఖర్చు చేశామని, 245 ఎకరాల భూసేకరణ కూడా చేపట్టామని వివరించారు.గత పాలకులు అనేక ప్రాజెక్టులను పూర్తి చేశామని ప్రజలను మభ్యపెట్టారని, అయితే వాస్తవంగా పెండింగ్‌లో ఉన్న పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందన్నారు. మిగిలిన బ్యాలెన్స్ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. కర్నె తండా పరిధిలోని తండాలకు సాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఎంపీ వివరించారు. రాష్ట్రం లో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం, 7 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 70 వేల ఉద్యోగాలు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మంజూరు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ ప్రాంతంలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు.పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తెచ్చాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డివనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కోసం రూ.87 కోట్లతో జీఓ తీసుకువచ్చినప్పటికీ, సుమారు రూ.47 కోట్లు ఖర్చు చేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని, మిగిలిన 40 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసి పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెండింగ్‌లో ఉన్న పనులను సుమారు రూ.29 కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేయడం జరిగిందని మిగిలిన 11 కోట్లు భూసేకరణ, ఇతరత్రా పెండింగ్ పనులకు ఖర్చు చేసి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, జిల్లాలో ఇప్పటి వరకు సుమారు రూ.2,100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

### సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత: నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో మార్కండేయ ప్రాజెక్ట్‌తో పాటు కర్నె తండా వంటి సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేసుకున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్ పనుల పూర్తి చేయడంపై దృష్టి సారించిందన్నారు.కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంత్ సేవాలాల్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా పేరు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందుకు సంబంధించిన చర్యలు చేపడతామని తెలిపారు.కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభంతో ఈ ప్రాంత రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయాభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ప్రాజెక్ట్ ద్వారా నీరు అందనున్న తండాల పరిధిలోని ఆయకట్టు భూములు సాగులోకి రావడంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. అనంతరం వనపర్తి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ తో కలిసి సర్జ్ పూల్ వద్ద ప్రారంభమైన నీటి ప్రవాహానికి పూజలు చేసి పూలు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
మంగళవారం, ఆగస్టు 25, 2026

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మన్ సత్యనారాయణతో నూతన మండల చైర్మన్ల భేటీ

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి: చైర్మన్ సత్యనారాయణ**



**గజ్వేల్ ఆగస్టు 24మీడియా టూ డే**

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ స్టేట్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను నూతనంగా నియమించబడిన గజ్వేల్ నియోజకవర్గ మండల చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల చైర్మన్ గా కర్ణాకర్, వర్గల్ మండల చైర్మన్ గా మట్ట సాయి,మర్కుక్ మండల చైర్మన్ గా ప్రభుదాస్, ములుగు మండల చైర్మన్ గా తూర్పింటి రాజు నియమితులయ్యారు. వీరంతా జిల్లా చైర్మన్ తప్పెట శంకర్, స్టేట్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ నేతృత్వంలో హైదరాబాద్ లో స్టేట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే కావాంపల్లి సత్యనారాయణను కలిశారు.ఈ సందర్భంగా నూతన మండల చైర్మన్లను సత్యనారాయణ అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంతాప సభ

**సీనియర్ జర్నలిస్టు తీరని లోటు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 24:రామన్నపేట,ప్రతినిధి**

స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు.సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇబ్రహీం సంతాప సభ మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో రిపోర్టర్ బూరుగు వెంకటేశం అధ్యక్షతన మంగళవారం ముక్కాముల కాంప్లెక్స్ లోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ఇబ్రహీం భాయ్ చిత్రపటానికి పూలమాలలు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ 51 సంవత్సరాలుగా ఒకే పత్రికలో పని చేస్తూ వివాదాస్పదరహిత వ్యక్తిగా ఉండడం గొప్ప విషయం అన్నారు. ఇబ్రహీంతో నాకు 2010 నుంచి పరిచయం ఉందని అని తెలిపారు.ఇన్ని సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో ఎన్నో రాజకీయ, సామాజిక ఒడిదడుగులను చూశారని,అనేకమంది ప్రజాప్రతినిధులను అధికారులను చూశారన్నారు. ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి,గుర్రం యాదగిరి రెడ్డి లాంటి ఎమ్మెల్యేలను చూశారన్నారు. జర్నలిజం విలువలను కాపాడుతూ నిబద్ధతగల వ్యక్తిగా జీవించారని అన్నారు.తనకు ఎన్ని బాధలు కష్టాలు ఉన్నా గుండెల్లోనే దాచుకొని పని చేశారన్నారు.నేడు విశ్లేషణాత్మకమైన వార్తలు రాసే జర్నలిస్టులు తగ్గిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీం కుటుంబ సభ్యులను కలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ కత్తి మీది సాము లాంటి జర్నలిస్టు వృత్తిలో నిబద్ధతతో కొనసాగాలని ఆయన కొనియాడారు. వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పాల్గొని ఆయనతో వారికున్న అభినాభావ సంబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే బసవ పున్నయ్య, టిడబ్ల్యుజే రాష్ట్ర కమిటీ సభ్యులు జహంగీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,రామన్నపేట ఉపసర్పంచ్ మోటె రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్,సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశం,టిడిపి మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్,బి ఎస్ పి మండల అధ్యక్షుడు నకరేకంటి నరేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కృష్ణ కౌండిన్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, సాల్వేరు అశోక్,మందడి ప్రభాకర్ రెడ్డి,గుత్త నరసింహారెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,రేహాన్, నాసర్,వివిధ పార్టీల నాయకులు మిర్యాల మల్లేష్,కందుల హనుమంతు,బషీర్ బేగ్, అక్రమ్,ఎస్.కె చాంద్, మండల విలేకరులు కనతాల శశిధర్ రెడ్డి,బి రమేష్,ఏటెల్లి శ్రీనివాస్,కె. వి.సుధాకర్ రాజు, తకియోద్దీన్,లవణం చంద్రశేఖర్,లవణం ఉపేందర్,నోముల శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అనాసాగరంగ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



నేలకొండపల్లి ఆగస్టు 24 మీడియా టుడే ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ మదర్ సాబ్. గ్రామపంచాయతీ కార్యదర్శి చట్టు వీరభద్రం. రేషన్ షాప్ డీలర్ పాపినేని రామకృష్ణ. గ్రామస్తులు కైరా రాఘవులు. గొడవర్తి సత్యనారాయణ. తుమ్మలపల్లి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 27 న జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ ఎదుట ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ధర్నా

**జిల్లా కలెక్టర్ ఎస్పి ని కలిసి వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు**




**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 24**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలతో ఏర్పడిన ం+జుజీూజ ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ మరియు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు గార్ల ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా జగిత్యాలజిల్లా టీజీజేఏసీఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగాచేపట్టబోయే ఉద్యమ కార్యక్రమాల గురించి ముందస్తుగా జిల్లా కలెక్టర్ గారికి మరియు సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ గారికి అనుమతి కోరుతూజిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు, కోచైర్మన్లు ఎం.డి. వకీల్, బోయినపల్లి ఆనందరావు, తుంగూరి సురేష్ గార్ల ఆధ్వర్యంలో విజ్ఞప్తిని అందజేశారు.ఈ కార్యక్రమాలపై జిల్లా యంత్రాంగానికి ముందస్తు సమాచారం అందిస్తూ, జగిత్యాల జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ఇతర పరిపాలనా సహకారం అందించి, కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని ప్రాతినిధ్యంలో విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారమే ం+జుజీూజ ప్రధాన లక్ష్యమని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందనే ఆశాభావంతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యాచరణను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ం+జుజీూజ ప్రకటించిన దశలవారీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా:?? 27-08-2026: 33 జిల్లా కేంద్రాల్లో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం?? 01-09-2026: పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు?? 10-09-2026: చలో హైదరాబాద్ -- మహా ధర్నాప్రధాన డిమాండ్లు:ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ం+జుజీూజ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమంలో ప్రధానంగా కింది డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు:1. జూూను రద్దు చేసి ూూను పునరుద్ధరించాలి.2. ్రా=జను వెంటనే అమలు చేయాలి.3. పెండింగ్‌లో ఉన్న 6 ణూలను వెంటనే విడుదల చేయాలి.4. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను నెలకు రెండు వేల కోట్ల చొప్పున వెంటనే చెల్లించాలి.5. హెల్త్ కార్డుల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. 6.ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి.ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు రవీందర్, సుగుణాకర్, రవి కుమార్, రాజేశం, గణేష్, నాల్గవ తరగతి ఉద్యోగుల అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

**నూతన జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులతో ఎస్పీ పరితోష్ పంకజ్ భేటీ**

**సిబ్బంది సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 24.**

నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారంలో పోలీస్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడితో పనిచేసే పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా పోలీస్ సాలరీ ప్యాకేజ్, ఆరోగ్య భద్రత, సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలపై అసోసియేషన్ నిరంతరం దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. సిబ్బంది సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. జనార్దన్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామని జనార్ధన్ తెలిపారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి విధి నిర్వహణ సామర్థ్యం మరింత పెరుగుతుందని, ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుందని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. రమేష్, ఇన్‌స్పెక్టర్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఎం. రాజారామ్, జి. సంతోష్ కుమార్, కూన రమేష్, అబ్దుల్ కరీమ్, టి. వెంకటేశం, జి. శ్రీనివాస్, పి. అరుణ కుమారి, అంగోథ్ రమేష్, ముజామిల్ తదితర నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 97 రద్దు చేయాలి

**- ఐటీఐ--పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలను విలీనం చేయకుండా అభివృద్ధి చేయాలి**

**- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.**




**నిర్మల్, ఆగస్టు 24 మీడియా టుడే జిల్లా ప్రతినిది**

ఐటీఐ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా వ్యవస్థలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన చేపట్టారుఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. మహేందర్, పి. కిరణ్ మాట్లాడుతూ విలీనం వద్దు విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాలి జీవో నంబర్ 97ను రద్దు చేయాలి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి" అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారని తెలిపారు. నిరసన సందర్భంగా పోలీసులు విద్యార్థులను అడ్డుకునే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలకు ప్రత్యేకమైన కోర్సులు, శిక్షణా విధానాలు, నైపుణ్యాల లక్ష్యాలు ఉన్నాయని వారు తెలిపారు. రెండు విభిన్న విద్యా వ్యవస్థలను విలీనం చేయడం వల్ల భవిష్యత్తులో విద్యా ప్రమాణాలు, కోర్సుల ప్రత్యేకత, ప్రయోగాత్మక శిక్షణతో పాటు విద్యార్థుల ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయడంపై దృష్టి పెట్టకుండా, రెండు విద్యా వ్యవస్థలను ప్రత్యేకంగా బలోపేతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంనాయకులు డిమాండ్ చేశారు. ఐటీఐల్లో ఆధునిక కోర్సులు, నూతన యంత్రాలు, మెరుగైన నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, ఆధునిక ప్రయోగశాలలు, పరికరాలు, హాస్టల్ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం విలీనాలపై కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, విద్యా నిపుణులతో చర్చించకుండా జీవో నంబర్ 97ను అమలు చేయడం సరికాదని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే జీవో నంబర్ 97ను రద్దు చేసి, ఐటీఐ--పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు రిషి వర్ధన్, జాషువా, రాఘవ, మున్నాతో పాటు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**జగిత్యాల మీడియా టుడే - ఆగస్టు 24**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



## వీరనారి చిట్యాల ఐలమ్మ మునిమనవరాలు చిట్యాల శ్వేత ఐలమ్మకు ఆత్మీయ స్వాగతం



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగస్టు 24 న్యూస్**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ గారి మునిమనవరాలు, తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత ఐలమ్మ గారు ఈరోజు మా ఇంటికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఆత్మీయంగా స్వాగతించి, కొద్దిసేపు స్నేహపూర్వకంగా ముచ్చటించారు. వీరనారి చిట్యాల ఐలమ్మ గారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, తెలంగాణ సమాజంలో మహిళల హక్కులు, సాధికారతపై చర్చించారు. ఈ సందర్భంగా చిట్యాల శ్వేత ఐలమ్మ గారు మా ఇంటికి రావడం ఎంతో ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## విద్యార్థి జీవితం ఒక మధురమైన జ్ఞాపకం



**సూర్యాపేట / హుజూర్ నగర్ మీడియా టుడే స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 24.**
విద్యార్థి జీవితం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మధుర మైన జ్ఞాపకం అని ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పశ్య శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని పద్మశాలి భవన్ లో ప్రియదర్శిని జూని యర్ కళాశాలలో 2006-2008 బ్యాచ్ విద్యార్థుల పూర్వ సమ్మే ళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో కళాశాలలో చదివే సందర్భంలో ఒక లక్ష్యం తో చదివితే మంచి స్థానానికి ఎదగవచ్చని తెలిపారు. 20 సంవత్సరాల క్రితం కళాశాలలో చదివి వివిధ స్థాయిలో స్థిరపడిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి కళాశాల ప్రిన్సిపాల్ పాఠాలు బోధించిన అధ్యాపకులను పూల బొకేలు శాలువాలతో సత్కరించి వారితో ఆడుతూ పాడుతూ పాత జ్ఞాపకాలను నెమరవేసుకొని సరదాగా గడిపారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు ఎస్ ఎం రఫీ, జక్కుల లక్ష్మణరావు, జక్కుల నాగేశ్వర రావు, మల్లా రెడ్డి, పుట్టపాక నరసింహారావు మట్టపల్లి రవీందర్, పూర్వ విద్యార్థులు శ్రీకాంత్ రెడ్డి, వీరేష్,స్వాతి, కృష్ణ కుమారి, అనూష. సుమలత, సునీల్, సతీష్, వంశీ, నరేందర్,సునీల్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ TGFDC ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 - సీజన్ 2' పోటీలు




**బాపట్ల కృష్ణమోహన్,**
**మీడియా టుడే, ఆగస్టు 24:**
బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఞ+ఖీణఞ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎఫ్‌డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్‌డీసీ ఈడీ కిషోర్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిల్మ్, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించామని తెలిపారు. గత ఏడాది నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభించిందని, 500కు పైగా లఘు చిత్రాలు, బతుకమ్మ పాటలు వచ్చాయన్నారు. ఈ సంవత్సరం కూడా యువ ప్రతిభావంతులు పోటీలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టించడానికి, సృజనాత్మక కంటెంట్‌కు వేదికగా నిలుస్తాయి. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు దోహదం చేస్తాయని ఈ పోటీలను నిర్వహిస్తున్నారు అని అన్నారు. లఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్‌టైమ్ 5 నిమిషాలకు మించకూడదు అని ఆయా వీడియోలు 4ఖ రిజల్యూషన్ కలిగి ఉండాలి అని అన్నారు. ఆసక్తి కలిగిన వారు వాటిని 2026 సెప్టెంబర్ 15లోపు youngfilmmaker schallenge@gmail.com మెయిల్‌కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి అని అన్నారు. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. 1 లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ. 20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేస్తారు.

## మంత్రులకు ఘనంగా స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 24):
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి సోమవారం విచ్చేసిన రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ డాక్టర్ మల్లు రవి కి టిపిఎస్సి ఉపాధ్యాయులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట మండలంలోనిహాజీపూర్ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఉన్నారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు.

# సంతు రవిదాస్ ఆశయాలను కొనసాగించాలి

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నిశీదర్ రెడ్డి



**భూపాలపల్లి/ మీడియేటర్ దే ఆగస్టు 24**
భూపాలపల్లి లోసంత్ రవిదాస్ 15వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మిక గురువు సామాజిక సంస్కర్త. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి సమీపంలోని సీర్ గోవర్ధనపురంలో జన్మించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, మానవ సమానత్వాన్ని చాటిన మహనీయుడుసంతు రవిదాసు ఒక చెప్పులు కుట్టుకునే సాధారణ వ్యక్తి నుండి దేశ ప్రజలు అందరు హిందువులు సమానమే హిందు తత్వం గురించి ప్రచారం చేసిన గొప్ప గురువు సంతు రవిదాసి వారి ఆశయాలను కొనసాగించాలని జిల్లా అధ్యక్షులు నిశీదర్ రెడ్డి అన్నారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలోసంత్ రవిదాస్ మహారాజ్ యొక్క 600 సంవత్సరాల జయంతిని పురస్కరించుకొని, వారి యొక్క జన్మస్థలం నుంచి తీసుకొచ్చినటువంటి పవిత్రమైన మట్టి కలశం బిజెపి పార్టీ కార్యాలయంలో ఉంచడం జరిగింది. వారు తెలిపారు ఈ పవిత్రమైన వారి యొక్క జన్మభూమి మట్టిని భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలకు, అన్ని వర్గాల ప్రజలు, కుల పెద్దలు, ఆ తర్వాత ప్రతి ఒక్కరి దగ్గరికి తీసుకువెళ్ళి, వారి చేతులపైన పూజ చేయించి, తిరిగి వారి జన్మస్థలమైనటువంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసికి పంపించడం జరుగుతుంది. వారు తెలిపారు బిజెపి పార్టీ దేశమంతా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ జగదీశ్వర్ పట్టణ అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం 22ఏ ఎత్తివేయాలి

### - నిషేధిత జాబితాలోని ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు

### - ప్రభుత్వం వెంటనే 22ఊా రద్దు చెయ్యాలి- టిఆర్ఎస్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో**
**ఆగష్టు 24, మీడియా టుడే :**
కరీంనగర్ నగరంలోని రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి చింతకుంట, మల్కాపూర్ రోడ్, తదితర ప్రాంతాల్లో పట్టాధారులుగా ఉన్న వారిని అక్రమంగా 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో ఈ ప్రాంతాలలో నివసించే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. రేకుర్తి, ఇతర ప్రాంతాలలో ఉండే ప్రజలు తమ అవసరాల కోసం భూములను అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. రిజిస్ట్రేషన్ ఆగిపోయి కొనుగోలు, అమ్మకాలు లేకుండా పోయినాయని. అంతేకాకుండా ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ఎలాంటి లోన్ లు రాకుండా ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ నగర పరిధిలోని ఈ ప్రాంతంలో నివాస గృహాలు, ప్లాట్లు మరియు పట్టా భూములను 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. రేకుర్తి ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు తమ కష్టార్జిత డబ్బులతో స్థలాలు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలతో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు తదితర ప్రభుత్వ రుసుములు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆయా ఆస్తులను 22 ఏ జాబితాలో చేర్చడంతో వాటి క్రయ విక్రయాలు, నిలిచి పోవడంతో ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. రేకుర్తి, విద్యానగర్, కొత్తపల్లి, చింతకుంట, మల్కాపూర్ రోడ్డ్ ప్రాంతంలో 22 ఏ సమస్యపై గతంలోనూ బాధితులు తమ సమస్య పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయించారు. నివాస గృహాలు ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి వారందరినీ 22 ఏ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుంది.

**ప్రతి సర్వే నంబర్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి**
బాధితుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, పారదర్శకంగా ఈ సమస్యను పరిష్కరించాలి. ఎన్నో ఏళ్లుగా అక్కడ ఇళ్లు నిర్మాణం చేసుకుని నివసిస్తున్న కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. బాధితులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా ప్రజల ఆస్తికి వారి హక్కులకు భంగం కలగకుండా, బాధితులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. రేకుర్తి 22 ఏ బాధితులు చేస్తున్న ప్రజాస్వామ్య బద్ధమైన ఆందోళనకు ప్రభుత్వం వెంటనే స్పందించి రేకుర్తి, ఇతర ప్రాంతాలలో నివాస గృహాలకు 22 ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోందని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అంకం శివరాణి, శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, బసవేణి రాజేందర్, నూతి చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల భద్రతే లక్ష్యం

**షీ టీమ్ ఆధ్వర్యంలో సమగ్ర అవగాహన కార్యక్రమం**

**షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలు, పాక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన**

**రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, అత్యవసర సేవల వినియోగంపై విద్యార్థులకు సూచనలు**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**నాగరాజు (ఆగస్టు 24)**
జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ లో విద్యార్థినీల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా షీ టీమ్ సేవలు, మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలు పొక్సో చట్టం సైబర్ నేరాల నివారణ వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై సమగ్రంగా విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎక్కడైనా వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. మహిళల హక్కులు లింగ సమానత్వం పరస్పర గౌరవం సమ్మతి (జశీఅంవత్) యొక్క చట్టపరమైన ప్రాముఖ్యతను సులభమైన ఉదాహరణలతో వివరించారు. అనుమతి లేకుండా చేసే ఏ చర్య అయినా చట్టరీత్యా నేరమేనని స్పష్టం చేశారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద లింకులు ఫేక్ అకౌంట్లు ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారులైంగిక వేధింపులు స్ట్రీట్ హరాస్మెంట్ స్టాకింగ్ వంటి ఘటనలు ఎదురైతే ఆలస్యం చేయకుండా షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 కు సమాచారం అందించాలని కోరారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే భావోద్వేగ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని అవసరమైతే షీ టీమ్ సహాయం తీసుకోవచ్చని అని అన్నారు అదేవిధంగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు హెల్మెట్ వినియోగం మద్యం గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవల ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహనతో పాటు భద్రతపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని. కళాశాల ప్రిన్సిపాల్ మీనాక్షి తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సైరాణి షీ టీమ్ సభ్యులు కళాశాల అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.




## ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధరావత్ చందర్ నాయక్



**మీడియా టుడే/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం మధిర కేవల తండాకు చెందిన మలిదశ ఉద్యమకారుడు ధరావత్ చందర్ నాయక్ తుర్కపల్లి మండల తెలంగాణ ఉద్యమకారుల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం,నెలవారీ రూ. 30,000 పింఛన్, అధికారిక గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్,తుర్కపల్లి మండల అధ్యక్షుడు కోట సురేష్, ప్రధాన కార్యదర్శి భూక్యా రమేష్ నాయక్, ఉద్యమ కారుల సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుంటిపల్లి సత్తయ్య,నాయకులు బండారి శ్రీను,దేవరుప్పల మల్లేష్,ధ్యాన బోయిన బొందయ్య,కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊటూరు- వేగురుపల్లి రహదారి కష్టాలు

**అధికారుల అలసత్వమా -పాలకుల**

**నిర్లక్ష్యమా ప్రశ్నిస్తున్న ఊటూరు గ్రామ ప్రజలు**



**మీడియా టుడే మానకొండూరు ఆగస్టు 24.**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం,ఊటూరు గ్రామం నుండి వేగురుపల్లికి గ్రామం వెళ్లే రహదారి తీవ్రంగా గుంతలు పడి అసలే వర్షాకాలం నీటి నిల్వ ఉండడం చేత గుంత ఎంత లోతుగా ఉన్నదో తెలియక ప్రమాదలు జరుగుతున్నాయి .ఇటు ఊటూర్ గ్రామ ప్రజలకు అటు వెగురుపల్లి గ్రామ ప్రజలకు మరియు వాహనదారులు ప్రయాణికులకు నిత్యం సాహసంతో గమ్యస్థానాలకు చేరుకోవడం జరుగుతుంది. రోడ్డు గుంతలు ఉండడం చేత కరీంనగర్ నుండి ఊటూర్ కు వచ్చే బస్సు కూడా టీజీ ఆర్ టీ సి బందు చేయడం. జరిగింది.అందువల్ల ఊటూరు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. తక్షణమే మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ఊటూరు వేగురుపల్లి రోడ్డు మరమ్మత్తులు జరిపించి, టీజీ ఆర్ టీ సి బస్ వచ్చే విధంగా చేయాలని ఊటూర్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారిని విజ్ఞప్తి చేస్తున్నారు.



# తనిఖీకి వచ్చి, విద్యార్థులకు సోషల్ పాఠాలు చెప్పిన కలెక్టర్!

**బల్మూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'సోషల్ టీచర్'గా మారిన హేమంత కేశవ్ పాటిల్**





**మీడియా టుడే నాగర్ కర్నూలు జిలా ప్రతినిధి (ఆగస్టు 24):**

పాఠశాల తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కాసేపు 'సోషల్ టీచర్'గా మారి విద్యార్థులకు పాఠం బోధించారు జిల్లా కలెక్టర్. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని బల్మూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన కలెక్టర్ 8వ తరగతి గదిలోకి వెళ్లి సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలపై వారిని ప్రశ్నిస్తూ, స్వయంగా బోర్డుపై అక్షాంశాలు, రేఖాంశాలు,భూమధ్యరేఖను వివరిస్తూ పాఠం చెప్పారు.పాఠశాలకు ఆకస్మికంగా చేరుకున్న జిల్లా కలెక్టర్ ముందుగా విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు నమోదును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పరిస్థితి, ఉపాధ్యాయుల హాజరు, తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రోజువారిగా అందించాలనిసూచించారు.అనంతరం 8వ తరగతి తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా సంభాషించారు. సాంఘిక శాస్త్రం పాఠ్యాంశానికిసంబంధించిన భూమధ్యరేఖభారతదేశంలో ఎడారులు ఏర్పడేందుకు కారణాలపై పలు ప్రశ్నలను విద్యార్థులను అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలను ఆసక్తిగా విన్న కలెక్టర్,పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకున్నారో స్వయంగా పరిశీలించారు.అక్షాంశాలు, రేఖాంశాలు అంటే ఏమిటి? భూమధ్యరేఖ ప్రాధాన్యత ఏమిటి? భూమిపై వివిధ ప్రాంతాలను గుర్తించడంలో వీటి ఉపయోగం ఏమిటి? వంటి అంశాలపై విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు సమాధానాలు చెప్పేలా ప్రోత్సహిస్తూ, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.విద్యార్థులకు అంశాలు మరింత స్పష్టంగా అర్థమయ్యేలా జిల్లా కలెక్టర్ స్వయంగా బోర్డు ముందుకు వెళ్లారు. బోర్డుపై అక్షాంశాలు, రేఖాంశాలు, భూమధ్యరేఖను రాస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు.పాఠ్యపుస్తకంలోని అంశాలను కేవలం చదివి గుర్తుంచుకోవడం కాకుండా, వాటి వెనుక ఉన్న భావాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భూమధ్యరేఖకు సంబంధించిన అంశాలను సులభమైన రీతిలో వివరిస్తూ, అక్షాంశాలు, రేఖాంశాల ద్వారా భూమిపై ప్రాంతాలను ఎలా గుర్తించవచ్చో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కలెక్టర్ స్వయంగా బోర్డుపై పాఠం బోధించడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయన చెప్పిన విషయాలను విన్నారు.భూమధ్యరేఖ, అక్షాంశాలు, రేఖాంశాలపై ప్రతి విద్యార్థికి పూర్తి స్థాయి అవగాహన ఉండాలని కలెక్టర్ సూచించారు. తరగతిలో కొంతమంది విద్యార్థులకు మాత్రమే పాఠ్యాంశం అర్థమయ్యేలా కాకుండా, ప్రతి విద్యార్థి విషయాన్ని పూర్తిగా గ్రహించేలా బోధన సాగాలనిఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను తరచూ ప్రశ్నించడం ద్వారా వారి అభ్యసన స్థాయిని అంచనా వేయాలని, చదువులోవెనుకబడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధించాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్నిపెంపొందించడంతో పాటు, పాఠ్యాంశాలపై ఆసక్తి కలిగించేలా బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థుల హాజరుతో పాటు వారి అభ్యసన ఫలితాలపై కూడా నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, వాటిని దైనందిన జీవితానికి అన్వయిస్తూ బోధిస్తే విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా తరగతి గదిలోకి వచ్చి విద్యార్థులతో మాట్లాడటమే కాకుండా బోర్డుపై పాఠం బోధించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. సాధారణంగా తనిఖీ సమయంలో అధికారికంగా పాఠశాల పరిస్థితులను పరిశీలించే కలెక్టర్, ఈసారి విద్యార్థులతో కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మమేకమై పాఠ్యాంశాన్ని వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఇన్చార్జిప్రధానోపా ధ్యాయుడు రజాక్ తెలిపారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తరగతి గదిలోనే ప్రశ్నలు అడిగి, అవసరమైన చోట స్వయంగా వివరణ ఇవ్వడం ద్వారా విద్యపై తనకున్న ప్రాధాన్యతను కలెక్టర్ చాటుకున్నరని ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు తెలిపారు. .పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింతమెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని వ్యక్తిగతంగా పరిశీలిస్తూ, అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. విద్యార్థులలో పాఠశాల పట్ల ఆసక్తి, చదువుపట్ల శ్రద్ధ పెంచే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డిఓ యాదగిరి, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, పాఠశాలప్రధానోపాధ్యాయుడు రజాక్ తదితరులు ఉన్నారు

# బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

**మారుమూల గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**పెద్దపీట- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**




**నడిగూడెం, ఆగస్టు 24 (మీడియా టుడే)-:**

మారుమూల గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తున్నామని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని ఈకే పేట తండాలో ఈకే పేట తండా నుంచి రామాపురం వరకు లింక్ రోడ్డు నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ.3.20 కోట్ల నిధులతో మూడు కిలోమీటర్ల మేర చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ ఆధ్వర్యంలో మహిళలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి హారతి ఇచ్చి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.తండా--రామాపురం గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ రహదారి నిర్మాణంతో రెండు గ్రామాల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్, విమలపంగు సరోజినీ రంగయ్య, చిర్రా రమ్య నాగేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి, ఉపసర్పంచులు బానోతు ప్రమీల, నలమాద వీరబాబు, మందుల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాతాకుల జ్యోతి మధుబాబు, గుండు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, కాసాని శివలింగం, పల్లా కళింగ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సైదా నాయక్, బారి వెంకన్న, రవి భార్గవ్, రామారావు, శ్యామ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపుణున్ని కోల్పోయింది

**సూర్యాపేట / హుజుర్ నగర్**

**మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 24.**

సారంపల్లి మల్లారెడ్డి మరణం తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉమ్మడి రాష్ట్ర రైతాంగం గొప్ప వ్యవసాయరంగ నిపున్ని కోల్పోయిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, ఏఐకేఎస్ అఖిలభారత నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మృతి చెందారని, వారి మరణం పార్టీకి, రైతాంగానికి తీరని లోటన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో రైతాంగ ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆరు దశాబ్దాలకు పైగ అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సాగునీరు వ్యవసాయ రంగాని కి రైతాంగానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా సూచనలు సలహాలు ఇచ్చిన మేధావి అన్నారు. ఎన్నో పుస్తకాలు రాసిన ఘనత ఆయనదన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ, రైతు సంఘం నాయకులు కంకణ బద్దులు కావాలన్నారు. ఈకార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాశం వీరబాబు, రేపాకుల మురళి, సంఘ మండల కార్యదర్శి పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరరావు, చిన్నశీ వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, చింతకాయల మల్లయ్య,గణపవరపు




శ్రీను, లక్ష్మీ నరసమ్మ, చందాల భిక్షం, నెట్టే వెంకటేశ్వర్లు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెగాం గోడు పట్టించుకోరా

**- హామీలు కాదు.. కార్యాచరణ కావాలి**

**- గుండెగాం గ్రామ యువకుడు నామత్కర్ నవీన్ డిమాండ్**

**భైంసా ఆగస్టు 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి నిర్మల్ జిల్లా భైంసా మండలం**



గుండెగాం గ్రామ ప్రజల పునరావాస సమస్యను ప్రభుత్వం ఇకనైనా తీవ్రంగా పరిగణించి, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని గుండెగాం గ్రామ యువకుడు నామత్కర్ నవీన్ డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా గ్రామ ప్రజలు పునరావాసం కోసం ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తూ, అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నా సమస్యకు పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు.గుండెగాం గ్రామం ముంపు ప్రాంతంగా మారడంతో ప్రతి వర్షాకాలంలో గ్రామస్తులు తీవ్ర భయాందోళనల మధ్య జీవించాల్సి వస్తోందని తెలిపారు. గతంలో ముథోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మూడు నెలల్లో పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అప్పటివరకు సిద్దూర్ ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించాలని సూచించారని గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ శాశ్వత పునరావాసం కల్పించకపోవడంతో గ్రామస్తుల సమస్య యథాతథంగా ఉందన్నారు.సిద్దూర్ ఎక్స్‌రోడ్ వద్ద కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా పూర్తిస్థాయి మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లలోకి నీరు చేరుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం హామీలు, పత్రికా ప్రకటనలతో సమస్య పరిష్కారం కాదని, ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో పునరావాస ప్రక్రియను ప్రారంభించాలని కోరారు.ప్రజల సహనాన్ని పరీక్షించొద్దుఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గుండెగాం గ్రామ ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని నామత్కర్ నవీన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ప్రజలను సమీకరించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నాలు, కలెక్టరేట్ వద్ద ఆందోళనలు చేపడతామని, అవసరమైతే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని హెచ్చరించారు. గుండెగాం ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## అచ్చంపేట నియోజకవర్గం రూ.146.71 కోట్లతో రహదారి

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. అచ్చంపేట పరిధిలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవితో మరియు టి పి సి సి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు.వనపర్తి సర్కిల్ పరిధిలోని ప్యాకేజీ-1లో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలోని రహదారులను హెచ్ ఏ ఎం విధానంలో వెడల్పు చేయడం, పటిష్టపరచడం మరియు నిర్వహణ చేపట్టనున్నారు. ఈ పనులతో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రజల ప్రయాణం సులభతరం కానుంది.రహదారుల అభివృద్ధితో వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్య, వైద్యం, వ్యాపార కార్యకలాపాలకు మరింత మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేటనియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని రహదారులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు..



# జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

**కేశబోయిన మురళీ కృష్ణ- టీ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు**



**కోదాడ, ఆగస్టు 24 (మీడియా టుడే)-:**
జీవో 97ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో కిడ్స్ మహిళా కళాశాల విద్యార్థినులతో కలిసి సోమవారం కోదాడ ఆర్డీవోకీ వినతిపత్రం అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తు, విద్యా హక్కులకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో 97ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మేకల వీరబాబు, కార్యదర్శి ఉదయ్ యాదవ్,అజయ్, వీరేశం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుదీప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై శిక్షణ



**కోదాడ, ఆగస్టు 24 (మీడియా టుడే)-;**
కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థి నులకు సైబర్ సెక్యూరిటీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని అనుదీప్ ఫౌండేషన్ నిర్వాహకులు రవి, ప్లేసెమెంట్ మేనేజర్ సాయి వరుణ్, శిక్షణ నిర్వాహకురాలు కావ్య పాల్గొని విద్యార్థులకుసైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీ ద్వారా కంప్యూటర్లు, నెట్‌వర్క్‌లు మరియు డిజిటల్ డేటాను హ్యాకర్లు మరియు వైరస్‌ల నుండి రక్షించడం, మరియు సైబర్ సెక్యూరిటీ అనేది డిజిటల్ దాడుల నుండి సిస్టమ్‌లు, నెట్‌వర్క్‌లు మరియు ప్రోగ్రామ్‌లను రక్షించే ప్రక్రియ అని, ఈ సైబర్ దాడులు సాధారణంగా సున్నితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడం, మార్చడం లేదా నాశనం చేయడం; రాన్సమ్‌వేర్ ద్వారా వినియోగదారుల నుండి డబ్బును బలవంతంగా వసూలు చేయడం ; లేదా సాధారణ వ్యాపార ప్రక్రియలకు అంతరాయం కలిగించడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకుంటాయని తెలిపారు.ప్రజల కంటే పరికరాలు ఎక్కువగా ఉండటం, దాడి చేసేవారు మరింత వినూత్నంగా మారుతుండటంతో, నేటి కాలంలో సమర్థవంతమైన సైబర్ సెక్యూరిటీ చర్యలను అమలు చేయడం చాలా సవాలుగా మారిందని తెలిపారు.
విజయవంతమైన సైబర్ సెక్యూరిటీ విధానంలో, సురక్షితంగా ఉంచాలనుకునే కంప్యూటర్లు, నెట్‌వర్క్‌లు, ప్రోగ్రామ్‌లు లేదా డేటా అంతటా బహుళ రక్షణ పొరలు విస్తరించి ఉంటాయి అని, ఒక సంస్థలో, ఏకీకృత ముప్పు నిర్వహణ గేట్‌వే వ్యవస్థ వివిధ ఉత్పత్తుల మధ్య అనుసంధానాలను స్వయంచాలకం చేయగలగటం మరియు గుర్తింపు, దర్యాప్తు, మరియు నివారణ వంటి కీలక భద్రతా కార్యకలాపాల విధులను వేగవంతం చేయగలదని తెలిపారు సైబర్ దాడుల నుండి సమర్థవంతమైన రక్షణను సృష్టించడానికి వ్యక్తులు, ప్రక్రియలు మరియు సాంకేతికత అన్నీ ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, టీపీవో పుష్ప లత, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి ని ప్రకటించాలి

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం**



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 24):**
నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ ప్రాంత ఉద్యోగ సంఘం అచ్చంపేట మండలం శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వివిధ పాఠశాల్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూసాధ్యమైనంత త్వరలో విద్యారంగ,ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యంగా51% ఫిట్మెంట్ తో పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగు లో ఉన్న 6 డి ఏ లను విడుదల చేయాలనికాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని అలాగే 29 రోజుల సమ్మె కాలానికి వేతనం అందజేయాలని, ఆశ్రమ స్కూల్లో సమస్యలనుపరిష్కరించాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యలను పరిష్కరించకుంటే ఉపాధ్యాయులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు గోవర్ధన్, రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# కేసులతో భయపెట్టలేరు కడవరకు కొట్లాడుతా

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేయాలనే ఆలోచన విరమించుకోవాలి**



**మణుగూరు,ఆగస్టు 24(మీడియా టుడే)**
ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వరుసగా కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా తాను భయపడేది లేదని, ప్రజల పక్షాన తన గొంతు వినిపిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. రేవంత్ సర్కార్ చేస్తున్న తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని అన్నారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేయాలనే ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. రేగా కాంతారావుపై నమోదైన కేసును కోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం తెలంగాణ తల్లి, కొమరం భీమ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న వారిని అణచివేయాలనే ఉద్దేశంతోనే తనపై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడ నిరసన కార్యక్రమం జరిగినా దానిని తనకు ముడిపెట్టడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో తన వాహనంపై దాడి జరిగిన సందర్భంలో కూడా తానే పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు.

**తప్పుడు ప్రచారాలతో అడ్డుకోలేరు...**
తనపై తప్పుడు ప్రచారం చేయించేందుకు కొంతమంది నాయకులు పత్రికల్లో కథనాలు రాయించేందుకు ప్రలోభాలకు గురిచేశారని రేగా కాంతారావు ఆరోపించారు. తాను పదవిలో ఉన్న సమయంలో ఎవరి వద్ద నుంచి అన్యాయంగా, అక్రమంగా ఎలాంటి ప్రయోజనం పొందలేదని, అక్రమ ఆస్తులు కూడబెట్టుకోలేదని స్పష్టం చేశారు. తన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తులపైనే వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు.తన ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అవి అక్రమంగా సంపాదించినవా కాదా తేల్చాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. గిరిజనుల నుంచి కౌలుకు తీసుకున్న భూములకు సంబంధించిన డబ్బులను కూడా వారికి చెల్లించానని తెలిపారు. పోడు భూముల కోసం తాను చేస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకే తనకు వేలాది ఎకరాల అటవీ భూములు ఉన్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..**
తనపై ప్రస్తుత ఎమ్మెల్యేతో పాటు జిల్లాలోని ముగ్గురు మంత్రులు చేసిన ఆరోపణలను నిరూపించాలని రేగా కాంతారావు సవాల్ విసిరారు. దమ్ముంటే మణుగూరు అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని అన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టించినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం, విమర్శలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని రేగా కాంతారావు అన్నారు. ప్రజా సమస్యలపై చివరి వరకు పోరాటం కొనసాగిస్తానని, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# స్వశక్తి ఇండస్ట్రీస్ ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ ప్యానల్

**- పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం**

**- ఈ నెల 26న ఎన్నికలు.. ఆరుగురు అభ్యర్థులతో ప్యానల్**

**ఉప్పల్,ఆగస్టు 24(మీడియా టుడే ప్రతినిధి):**
స్వశక్తి ఇండస్ట్రీస్ అండ్ ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (ఎస్సీ, ఎస్టీ) ఎన్నికలు ఈ నెల 26న నిర్వహించనున్న నేపథ్యంలో వెర్నియర్ కాలిపర్ ప్యానల్ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సంఘం రిజిస్ట్రేషన్ నంబర్ 289/2008 కాగా, పారిశ్రామికవేత్తల సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు.వెర్నియర్ కాలిపర్ గుర్తుపై పోటీ చేస్తున్న ప్యానల్‌లో అధ్యక్షుడిగా చందోలు బాబూరావు, ప్రధాన కార్యదర్శిగా చింతల రమేష్, జాయింట్ సెక్రటరీగా నాగలూరు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కొండపల్లి శ్యామసుందర్‌రావు, కోశాధికారిగా పుట్టి నాగరాజు, ఆడిటర్‌గా జి. సుబ్రహ్మణ్యేశ్వరరావు బరిలో ఉన్నారు.పారిశ్రామికవేత్తలకు అవసరమైన రుణాలు, ప్రభుత్వ పథకాలు, పరిశ్రమల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్యానల్ సభ్యులు తెలిపారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.సంఘ సభ్యుల కోసం గుర్తింపు కార్డులు అందజేయడం, సభ్యుల వివరాలతో ప్రత్యేక సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం, పరిశ్రమల వద్ద ఎదురయ్యే సమస్యలను ఫోన్, వాట్సాప్ ద్వారా స్వీకరించి స్పందించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అలాగే సభ్యుల కుటుంబాల సంక్షేమానికి అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.పారిశ్రామికవేత్తల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అభ్యర్థులు తెలిపారు. ఈ నెల 26న జరిగే ఎన్నికల్లో వెర్నియర్ కాలిపర్ గుర్తుపై ఓటు వేసి తమ ప్యానల్‌ను గెలిపించాలని సభ్యులను కోరారు.






**ఏఐటీయూసీ పోరాట ఫలితమే ఆటో డ్రైవర్ కార్మికుల పోరాటాలకు**

# రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి హామీ ఇచ్చింది

**మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి.**




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 24):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ కార్మికుల నిరవధిక సమ్మెను 24, తారీఖున ఆటోల బంధుకు పిలుపు ఇవ్వడంతోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రాత్రి కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి 13 డిమాండ్లు పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా రాసి హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు సమ్మెను విరమణ విరమించారని,ఆటో, క్యాబ్, వ్యాన్ డ్రైవర్స్ న్యాయమైన సమస్యల పరిష్కారకానికై చేసిన పోరాటంలో ముందుండి విజయవంతం చేయడం జరిగిందని, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి పెద్దన్న పాత్ర వహిస్తూ, జేఏసీ ముందుండి నడిపిన ఏఐటీయూసీ సంఘం 1920 నుండి 2026 వరకు ఏఐటీయూసీ ద్వారానే అనేక కార్మికుల కర్షకుల అసంఘటిత రంగ హక్కులు సాధించబడ్డాయని నిలువెత్తు సాక్ష్యం అని, మొన్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలసరి వేతనం ఒకటో తారీకున వచ్చే విధంగా, నిన్న ఎన్ హెచ్ ఎం, మున్సిపల్ వర్కర్స్ కు వారంతా సెలవులు నెల సెలవులు క్యాజువల్ సెలవులు రావడం జరిగింది , నేడు ఆటో డ్రైవర్ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి 13 హామీలను అమ్మలు చేయాలని చెబితే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి హామీలను నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది, ఆటో రంగా రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్ కు పింఛన్ ఇవ్వాలని,ముమ్మాటికి ఏఐటీయూసీ విజయంగా జేఏసీ ఆటో డ్రైవర్ కార్మికుల విజయంగా భావించాల్సిందిగా కార్మికులకు తెలిపారు, ఏ రంగంలోనైనా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో సెక్టార్లలో కార్మికుల పక్షాన నిలబడేది ఏకైక మునగాడి సంఘం ఏఐటియుసి సంఘం అని సగర్వంగా చెప్పగలుగుతాం, కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, శాసనసభ,శాసనమండలిలో కార్మికుల గొంతుకై బడుగు బలహీన వర్గాల సమస్యల పైన నిరంతరం గల మెతుతో మాట్లాడుతున్న నాయకులు ఎవరైనా ఉన్నారంటే అది కమ్యూనిస్టు నాయకులు మాత్రమే అనేది జగమెరిగిన సత్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, ఏఐటియుసి ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి రజాక్, ఆటో డ్రైవర్లు భీమయ్య, నిరంజన్, బాలస్వామి, సర్దార్, కీట్స్ ,రాజు, తదితర ఆటో డ్రైవర్ పాల్గొన్నారు.

# మిర్చి కోల్డ్ స్టోరేజ్ యజమానులతో సమీక్ష సమావేశం

**కోల్డ్ స్టోరేజ్ యజమానులు ట్రేడింగ్ లైసెన్స్ పొంది ఉండాలి**

**ఏం సి చైర్మన్ బండారు నరసింహారావు**

**మీడియా టుడే మధిర:**
మార్కెట్ కమిటీ పరిధిలోని మిర్చి వ్యాపారం నిర్వహిస్తున్న మరియు కోల్డ్ స్టోరేజీ యజమానులు తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొంది ఉండాలని మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీ యజమానులు మిర్చి వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పరిధిలోని మిర్చి వ్యాపారస్తులు తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు .ఈ క్రమంలో మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా లైసెన్స్ పొందిన అనంతరమే వ్యాపార కార్యా కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఆ విధంగా లైసెన్స్ పొందిన వారు కమిటీ పరిధిలో కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు కమిటీకి పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజీ తనిఖీ బృందం టీం లీడర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్ జె. నరేందర్ ,తనిఖీ బృందం సభ్యులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, మిర్చి వ్యాపారులు ,కోల్డ్ స్టోరేజ్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు



# మారేళ్లపాడు పనులపై ఎమ్మెల్యే పాయం సమీక్ష

**- పనుల్లో జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి: ఎమ్మెల్యే.**



**అశ్వాపురం,ఆగస్టు 24(మీడియా టుడే)**
రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. అశ్వాపురం మండలంలోని మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, మిగిలిన పనులు, సాంకేతిక అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వేగంపెంచాలనిసూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రాజెక్టు పనుల ప్రస్తుత స్థితిపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమగ్రంగా చర్చించారు. మిగిలిన పనులను సమన్వయంతో పూర్తి చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అవసరమైన సాంకేతిక, పరిపాలనా అంశాలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు పినపాక నియోజకవర్గ రైతులకు ఎంతో కీలకమని అన్నారు. ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుబాటులోకి వస్తే వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని, సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు రైతుల ఆదాయానికి కూడా ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తయిన తర్వాత ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి కొరత తగ్గుతుందని, వ్యవసాయ పనులకు నీటి భద్రత మెరుగుపడుతుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల పైప్‌లైన్‌ను జాకారం ఊర చెరువుకు అనుసంధానించాలి

**అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామ రైతులు, నాయకులు**

**జేడి మల్లంపల్లి ఆగస్టు 24,(మీడియా టుడే )**
జాకారం గ్రామంలోని ఊర చెరువుకు దేవాదుల పైప్‌లైన్‌ను తక్షణమే అనుసంధానం చేసి సాగునీటి కష్టాల నుంచి కాపాడాలని కోరుతూ ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీకి గ్రామ రైతులు, నాయకులు వినతిపత్రం సమర్పించారు. జాకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్‌ను కలసి తమ ప్రాంత సాగునీటి సమస్యలను సుదీర్ఘంగా వివరించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దాసరి రమేష్ మరియు గ్రామ రైతులు మాట్లాడుతూ... గ్రామానికి అత్యంత సమీపంలో ఉన్న శివారు ప్రాంతం గుండానే దేవాదుల ప్రధాన పైప్‌లైన్ వెళ్తున్నప్పటికీ, సమీపంలోని ఊర చెరువుకు నీటిని మళ్లించే పరిస్థితి లేకపోవడం విచారకరమని తెలిపారు. పైప్‌లైన్ పక్కనే ఉన్నా నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దేవాదుల పైప్‌లైన్ నుండి జాకారం ఊర చెరువుకు అనుసంధానం కల్పిస్తే, ఊర చెరువు నిండటమే కాకుండా దాని దిగువన ఉన్న లోకం చెరువు కూడా పూర్తిస్థాయిలో నీటితో నిండుతుందని వివరించారు. దీనివల్ల చుట్టుపక్కల వ్యవసాయ భూములకు పుష్కలంగా సాగునీరు అందడంతో పాటు, భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పైప్‌లైన్ అనుసంధాన పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి రమేష్‌తో పాటు గ్రామ రైతులు, నాయకులు దేవునూరి రమేష్, బండారి రమేష్, ఈర్ల చంద్రసేన, మ్యాదరి రాజేందర్, అన్నబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బాలురకు నూతన వసతి గృహాన్ని నిర్మించాలని వినతి



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 24):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట బీసీ బాలుర వసతి గృహానికి నూతన భవనాన్ని నిర్మించేందుకు కోరుతూ సోమవారం వేసే విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దేగ అనిల్ కుమార్ అచ్చంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాగ అనిల్ కుమార్ మాట్లాడుతూఅచ్చంపేట పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో పేద మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అనేక మంది విద్యార్థులు వసతి పొందుతూ విద్యాభ్యాసం చేస్తున్నారని. అయితే ప్రస్తుత వసతి గృహ భవనం పాతబడిపోవడం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యల కారణంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన వాతావరణం కల్పించేందుకు అచ్చంపేట బీసీ బాలుర వసతి గృహానికి నూతన భవన నిర్మాణం చేపట్టడం అత్యవసరం అని వినతిలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. సంబంధిత అధికారులతో భవనాన్ని సాంకేతికంగా పరిశీలించి, అవసరమైన నిధులు మంజూరు చేసి, ఆధునిక సౌకర్యాలతో నూతన వసతి గృహ భవన నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని మనవి చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన పరిష్కారం చూపగలరని కోరారు.

# ఓటర్లకు నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**సి రమేష్ రెడ్డి ఆగస్టు 24**
సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఏఈఆర్‌ఓలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు, మ్యాపింగ్ కాని ఓటర్లు మరియు అనామలీ ఓటర్లకు నోటీసుల పంపిణీపై సమీక్షించారు.జిల్లాలో గుర్తించిన 12 వేల మంది అన్‌మ్యాప్డ్ ఓటర్లు, 74 వేల మంది అనామలీ ఓటర్లకు సంబంధిత బూత్ లెవల్ అధికారుల బి ఎల్ ఓ లు ద్వారా నోటీసులు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరుకు నోటీసు చేరేల బి ఎల్ ఓ లు క్షేత్రస్థాయిలో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఎలాంటి ఓటరు మిగిలిపోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు .నోటీసుల పంపిణీ పూర్తయిన వెంటనే సంబంధిత వివరాలను ఎస్ఐఆర్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నోటీసుల పంపిణీ, పోర్టల్‌లో డేటా అప్‌లోడ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా ఏఈఆర్‌ఓలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధిత హియరింగ్ తేదీ, సమయం, వేదిక తదితర వివరాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణయించిన తేదీల్లో హియరింగ్‌కు ఓటర్లు హాజరయ్యేలా బి ఎల్ వో లు వారికి అవగాహన కల్పించాలని సూచించారు.ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాత రెడ్డిపాలెంకు రేషన్ షాప్ కేటాయించాలి



**పినపాక ఆగస్టు 24 (మీడియా టుడే )**
:పినపాక మండలం పాత రెడ్డిపాలెం గ్రామానికి ప్రత్యేకంగా రేషన్ షాప్ కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సాగబోయిన నాగకుమారి, ఉప సర్పంచ్ సానికొమ్మ శ్రీనివాసరెడ్డి పినపాక తహసీల్దార్ శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రేషన్ షాప్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర రేషన్ సరుకుల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు రేషన్ సరుకులు పొందేందుకు దూర ప్రాంతాలకు వెళ్లడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు . గ్రామంలో అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం పాత రెడ్డిపాలెంకు రేషన్ షాప్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించి రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని సర్పంచ్, ఉప సర్పంచ్ కోరారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి హుండీ విరాళంగా అందజేసిన బబ్బూరు రాందాస్ గౌడ్



**మర్కూక్ ఆగస్టు 24మీడియా టూ**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి హుండీ విరాళంగా అందజేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బబ్బూరు రాందాస్ గౌడ్.ఈ సందర్భంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా హుండీ విరాళం అందించిన బబ్బూరు రాందాస్ గౌడ్ వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు దాతల సహకారంతో ఆలయ పనులు తుది దశకు చేరుకున్నాయని ఈ నూతన ఆలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు బాలరాజు వెల్లడించారు. ఆలయానికి విరాళాలు అందజేసే వారు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు.ఈ భక్తిపూర్వక కార్యక్రమాలకు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బడంగ్‌పేట్‌లో రూ.65 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**ఆగస్టు 24 న్యూస్**







నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, మాజీ మంత్రి శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారు శంకుస్థాపన చేయనున్నారు.బడంగ్‌పేట్‌లోని ఏజీఆర్ కాలనీలో రూ.36 లక్షలతో, నాదర్‌గుల్ శాంతినగర్ కాలనీలో రూ.16 లక్షలతో, గుర్రంగూడ జీబీఆర్ కాలనీలో రూ.13 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం రూ.65 లక్షల వ్యయంతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడంతో పాటు కాలనీల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సబితా ఇంద్రారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజా అవసరాలే ప్రాధాన్యత... అభివృద్ధే లక్ష్యం... మహేశ్వరం అభివృద్ధి పథంలో మరో ముందడుగు!

## కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు: రామకోటి రామరాజు

**పోలీసు సంఘం అధ్యక్షుడు సుభాష్ కు ఘన సన్మానం**



**గజ్వేల్ ఆగస్టు 24మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చిందం సుభాష్ ను శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం సీతారాములు ఫొటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి, పట్టుదల, నిబద్ధతతో ముందుకు సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. ఒక బాధ్యతను పొందడం కంటే, ఆ బాధ్యతకు సంపూర్ణ న్యాయం చేస్తూ ప్రజలకు సేవ చేయడమే అసలైన విజయమని పేర్కొన్నారు. చిందం సుభాష్ లో మరో విశిష్టమైన కోణం ఆధ్యాత్మిక భక్తి అని పేర్కొన్నారు. భద్రాచల శ్రీ సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పించి తన భక్తిని చాటుకున్నారన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, గుజ్జెటి వెంకన్న, తిరుపతి పాల్గొన్నారు.

## హబ్సిగూడ బీజేపీ ఎండోమెంట్ సెల్‌లో నూతన నియామకాలు

**- ముగ్గురు నాయకులకు కీలక బాధ్యతలు**



**ఉప్పల్, ఆగస్టు 24 (మీడియా టుడే ప్రతినిధి):**
బీజేపీ హబ్సిగూడ డివిజన్ ఎండోమెంట్ సెల్ (ధార్మిక విభాగం)లో టి. రాఘవేందర్‌రెడ్డి, ఆర్. బుచ్చిరెడ్డి, విద్యా సాగర్‌రెడ్డిలను సామాజిక వర్గాల ప్రతినిధులుగా నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు జిల్లా కన్వీనర్ చంద్రమౌళి, కో-కన్వీనర్ వల్లి నాయుడులకు, బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వారికి పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు నియోజకవర్గంలో

# ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు





**పినపాక ఆగస్టు 24(మీడియా టుడే ):**
కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన అక్రమ కేసులపై న్యాయ పోరాటంలో విజయం సాధించి పెట్టిన కేసులన్నీ రాజకీయ కుట్రతో పెట్టినవని హైకోర్టు కేసు కొట్టేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు గారు నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజానీకం...ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూఒక మహిళను అడ్డుపెట్టుకొని ఇలాంటి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైనది కాదు అని హెచ్చరించారు. .లైంగిక వేధింపుల కేసు వల్ల తన కుటుంబం ఎంతగానో మనస్తాపం అనుభవించిందని, కానీ నిజం గెలుస్తుందనే నమ్మకంతో ముందుకు సాగామన్నారు.పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు చూపిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు..నాపై నమోదుచేసిన కేసు పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగమేనని నేను మొదట్నుంచే చెబుతున్నాను.నిజం న్యాయం మీద ఉన్న విశ్వాసంతోనే న్యాయపోరాటం చేశాను, చివరకు సత్యమే గెలిచింది. ప్రజల ఆశీర్వాదం,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందించిన అండతో ఈ పోరాటంలో నిలబడగలిగాను.రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు,కానీ తప్పుడు ఆరోపణలు చేసి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం ప్రజాస్వామ్యానికి మంచి కాదు.ఇకపై ప్రజాసేవకే మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని అన్నారు.ఇలాంటి అక్రమ కేసులకు భయపడే పరిస్థితి లేదని అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 లో హామీలు ఇచ్చి ప్రభుత్వంకి వచ్చిన తర్వాత ప్రజలను అనేక ఇబ్బందులను గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు.. .ఇప్పటినుంచి మరింత ఉత్సాహంతో ప్రభుత్వానికి ప్రతి క్షణం వారు ఇచ్చిన హామీలపై గుర్తు చేస్తూ ధర్నాలు పోరాటాలు సాగిస్తూ ప్రజల పక్షాన నిలబడతామని సూచించారు..ఇకనైనా ప్రభుత్వం నిద్ర వీడి ఇలాంటి అక్రమ కేసులు కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు..

**కల్యాణలక్ష్మి నిధులను వెంటనే విడుదల చేయాలి**

హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం సరికాదు
పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి, పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందక పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు.కల్యాణలక్ష్మి, పథకాలకు సంబంధించి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడం వల్ల సమస్య మరింత జాప్యమవుతోందని రేగా కాంతారావు పేర్కొన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సాయం అందించాలని కోరారు...ప్రభుత్వం వెంటనే స్పందించి కల్యాణలక్ష్మి నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు...

## గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా దేశగాని కుమార్ గౌడ్







**తొర్రూరు, ఆగస్టు 24 (మీడియా టుడే)**
గౌడ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా దేశగాని కుమార్ గౌడ్ ఎన్నికయ్యారుఅని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ తెలిపారు.సోమవారం డివిజన్ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘం 22వ వార్షిక సమావేశం దీకొండ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత న రాయిపెల్లి యాకయ్య గౌడ్ సమన్వయకర్త గా నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. సంఘ ప్రధాన కార్యదర్శిగా పులి ముత్తీ లింగం గౌడ్,కోశాధికారిగా బాలగాని నర్సయ్య గౌడ్ లను గౌరవాధ్యక్షుడిగా మోడెం వెంకన్న గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తాళ్ల పెల్లి బిక్షం గౌడ్,పెరుమాళ్ళ వెంకన్న గౌడ్,కార్యదర్శులుగా బండారి ఎల్ల గౌడ్, చిరగాని రమేష్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా రావుల సదానందం గౌడ్, తాళ్ళపెల్లి నాగయ్య గౌడ్,గుండ్ల అనిల్ ఎన్నికయ్యారునూతన అధ్యక్షుడు కుమార్ గౌడ్ మాట్లాడుతూ...గౌడ కులస్తులకు బీసీ రుణాల్లో ప్రాధాన్యత కల్పించాలని, గౌడ కులస్తులకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలన్నారు.గీతా పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వృద్ధులైన గీత కార్మికులకు ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని, ఈత, తాటి చెట్లు ఎక్కేందుకు ఉపయోగపడే యంత్ర పరికరాలను రాయితీపై గీత కార్మికులకు అందించాలని కోరారు. అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.రాబోయే 2 సంవత్సరాలలో అందరి సహకారంతో సంఘ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.సంఘ ముఖ్య సలహాదారుడు గోపా మండల అధ్యక్షుడు రాయి పెల్లి యాకయ్య గౌడ్ విశిష్ట సేవా జ్యోతి" గురుదేవోభవ" కళా రత్న" గురుబ్రహ్మ వంటి జాతీయ"రాష్ట్ర అవార్డులు అందుకున్న సందర్భంగా మెమెంటో శాలువాతో ఘనంగా సన్మానించారు .అదేవిధంగాగతంలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి అమెరికాలో ఎమ్మెస్ చేస్తున్న కొండం సింధును,ఐఐటి ఎంటెక్ సీటు పొందిన గంగోత్రిని మరియు మెడిసిన్ లో సీటు పొందిన సాయి మన్విత ,సంకీర్తన, సంజీవనల తోపాటు ఐఐఐటి లో సీటు సంపాదించిన యశ్వంతులను శాలువా మెమెంటో తో సంఘ సభ్యులు అందరూ ఘనంగా సత్కరించారు.నూతన కమిటీ నియామకానికి సహకరించిన పరపతి సంఘం ప్రతినిధులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్,గోపా జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ రమేష్ గౌడ్,తండా రామస్వామి గౌస్,కొయ్యడ కుమారస్వామి గౌడ,రమేష్ గౌడ్, కొండం జనార్దన్ గౌడ్, నానం రత్నశేఖర్ గౌడ్,బండారి ఎల్లా గౌడ్,మోడం వెంకన్న గౌడ్ సోమ నరసయ్య గౌడ్,నగేష్ గౌడ్ , అనేపురం వెంకన్న గౌడ్,దేవేందర్ గౌడ్,గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా గుండాల బస్టాండ్

**రోడ్డుపైనే బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూపులు!తప్పని తిప్పలు -లక్షలు ఖర్చు.. బస్టాండ్ ఉన్న ఉపయోగం శూన్యం! లక్షల ఖర్చు..**

**బస్టాండ్లలోకి వెళ్ళని బస్సులు రోడ్డుపైనే మహిళలు, వృద్ధులు, విద్యార్థుల నిరీక్షణ-ఆర్టీసీ అధికారుల తీరుపై ప్రజాగ్రహం**

**ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవ తీసుకుని బస్టాండ్లలోకి బస్సులు వెళ్ళేలాగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్టాండ్ పునరుద్ధరించాలి**



**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని బస్టాండ్ భవనం నిర్మించి ఏళ్లు గడుస్తున్నాను ప్రయాణికులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో అట్టహాసంగా నిర్మించిన బస్టాండ్ అందుబాటులో ఉన్నప్పటికీ, ఆర్టీసీ బస్సులు మాత్రం బస్టాండ్ లోపలికి రావటంలేదు. బస్సులు రాకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండాల్సిన బస్టాండ్ ఇప్పుడు నిరుపయోగంగాను అలంకారప్రాయంగాను మారిందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. బస్సుల కోసం ప్రయాణికులు ప్రధాన రహదారిపైనే ఎండకు ఎండుతు వానకు తడుస్తూ నిలబడాల్సి వస్తోందని అంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు రహదారిపై ప్రయాణికులు నిలబడటం వల్ల ప్రమాదాల జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**"ప్రజాధనంతో నిర్మితమైన బస్టాండ్ ప్రజలకు ఉపయోగ పడకపోవడం ఏమిటికీ నిర్మాణం చేసినట్లు?"**

గత ప్రభుత్వం ప్రజాధనంతో నిర్మించిన బస్టాండ్ ప్రారంభించి ప్రజలకు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకూ వచ్చి వాడుకలో ఉంచాల్సిన బాధ్యత ప్రస్తుతం ఉన్న పాలకులు మరియు ఆర్టీసీ అధికారులపై ఉందని గుండాల మండల ప్రజలు అంటున్నారు. బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించగలిగినప్పుడు.. దానిని వాడుకలోకి తీసుకురావడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3సంవత్సరాలు కావస్తున్నా గుండాల బస్టాండ్ ఉపయోగంలోకీ తీసుకురావడంపై దృష్టి పెట్టకపోవడం పట్ల మండల ప్రజలు అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి వివిధ పనుల కోసం తప్పనిసరి నిత్యం మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు వస్తుంటారు పోతుంటారు. బస్టాండ్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.ప్రజల కోసం నిర్మించిన బస్టాండ్ ప్రజలకే ఉపయోగపడేలాగా ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇకనైనను ప్రజాప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం వీడి బస్టాండ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గుండాల మండల ప్రజలు కోరుతున్నారు.

## పేదింటి కల సాకారం హస్గుల్‌లో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ



**భైంసా ఆగస్టు 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో హస్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారు షిందే వర్షాబాయి ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి, నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదం ఝాన్సీ రాణి, దత్త ప్రసాద్, ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు షిందే వర్షాబాయికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సూచించారు. ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తయి లబ్ధిదారుల కుటుంబాలు సొంతింటిలో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

# శ్రీవారికి చక్రస్నానం



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
తెలంగాణ తిరుపతిగా బాసిల్లుతున్న ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం దివ్య క్షేత్రములో శ్రీ వేంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవములు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. స్వామివారి ప్రాతః కాల అర్చన అనంతరం యాగశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో స్వామివారికి అనుస్ధానములు, హోమములు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పవిత్ర విసర్జన ,పూర్ణహృతి మరియు చక్రస్థానంతో పవిత్రోత్సవములు ముగిసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల విజయ్ దేవశర్మ ,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ,వేద పండితులు ఆలయ ఉప ప్రధానార్చకులు మురళి మోహన్ శర్మ, వార్షిక పవిత్రోత్సవములకు సహకరించిన హైదరాబాదు వాస్తవ్యులు బృందావనం వెంకటసుబ్బారావు, అర్చకులు మరియు సిబ్బంది , భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గో డౌన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నడిగూడెం, ఆగస్టు 24(మీడియా టుడే)-:.**
నడిగూడెం మండలం కేంద్రంలో 30 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గోడౌన్ నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన తహసిల్దార్ ఎల్ మంగ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన సభ్యురాలు నడిగూడెం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు అత్యధికంగా నిధులు కేటాయిస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గోడం మండలానికి కేటాయించడం పట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి,ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ లావణ్య, వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,బడేటి వెంకటేశ్వర్లు,కాసాని శివలింగం,పల్లా కళింగ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కాసాని శివ భద్రయ్య అర్ ఐ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**-కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 24 :**
సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఆర్ఓ స్వామి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 193 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా నగరపాలికకు 58, గృహ నిర్మాణ శాఖకు 42 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. సీఎం క్యాంపు కార్యాలయం, సీఎస్ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎప్పటికప్పుడు లాగిన్ లో పరిష్కరించిన దరఖాస్తులను అప్డేట్ చేయాలన్నారు. మేజర్ ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులను సంప్రదించి దరఖాస్తులను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 24:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని ఎబినేజర్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి విద్యార్థి నాగచైతన్య, 4వ తరగతి విద్యార్థిని శ్రీనిత్య, 6వ తరగతి విద్యార్థిని అనన్య, 2వ తరగతి విద్యార్థి పందిరి హానిషిత్ లు ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించారు. అదే విధంగా జాతీయ స్పెల్ బీ పోటీలలో 6వ తరగతి విద్యార్థిని అనన్య రన్నరప్ గా, 4వ తరగతి విద్యార్థి విశ్వతేజ్ విజేతగా నిలిచి పాఠశాలకు పేరు తెచ్చారు. ఈ ఏడాది నిర్వహించిన స్పెల్ బీ నేషనల్ లెవల్ కాంపిటీషన్ కు ఎంపికై జాతీయ స్థాయిలో బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డును గెలుచుకున్నట్లు కరస్పాండెంట్ ఇస్సాక్ అబ్రహం, ప్రిన్సిపాల్ సుసీ ఇస్సాక్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, మాజీ సర్పంచ్ మరిపెల్లి నారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల ఆదిరెడ్డిలు హాజరై విద్యార్థులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ ఇసాక్ అబ్రహంను గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 24:**
రాయికల్ మండలం బోర్నపల్లిలో గ్రామ సర్పంచ్ కోడిపెల్లి రాజవ్వ అధ్యక్షతన సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పద్మయ్య, ఉపసర్పంచ్ భూమేష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఆంజనేయులు, ఉప్పు లక్ష్మణ్, రాగుల సత్యం, సత్యబామ, చెరువు చెర్మెన్ గుర్రం రాజేశం, జిపిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 24:**
ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని ఎంపిడిఓ చిరంజీవి అధికారులకు సూచించారు. రాయికల్ మండలం రామోజీపేట్ గ్రామ పంచాయతీని సోమవారం ఎంపిడిఓ సందర్శించి గ్రామ పంచాయతీ అభివృద్ధి, పారదర్శకత, పారిశుద్ధ్యం మరియు ప్రజలకు మెరుగైన సేవల అందించడంపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన వివరాలను రెండు రోజులలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, 16వ ఆర్థిక సంఘం నిధుల ప్రణాళికను మూడు రోజులలోపు పూర్తి చేయాలని, ప్రతి ఇంటి నంబర్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఎంపిఓ సుష్మ, పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు పాల్గొన్నారు.

## ఏసీపీ కార్యాలయంలో మొక్కలు నాటిన తులసి

**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా ఆగస్టు 24 :**



ఆర్మూర్ పట్టణంలోని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఏసిపి వెంకటేశ్వర రెడ్డికి జాతీయ అవార్డు గ్రహీత సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొక్కలు నాటి గ్రీన్ ఛాలెంజ్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు తమ ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో కళాశాలలో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పరిశుభ్రమైన పచ్చదన వాతావరణం ఏర్పాటు కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పట్వారి తులసి సేవలు యువతరానికి స్ఫూర్తిదాయకమని వారి సేవలకు మరువలేనిదని ఏసిపి వెంకటేశ్వర రెడ్డి అన్నారు.

## రామాపురం పాఠశాలలో విద్యార్థుల కోసం మోటారు ఏర్పాటు

**చిలుకూరు, ఆగస్టు 24 మీడియా టుడే-:**



చిలుకూరు మండల రామాపురం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రధానోపాధ్యాయిని ఎన్.జి. శివకుమారి ఆధ్వర్యంలో 60,000 రూపాయలతో బోరు వేయించి మోటారు ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన ఈ చర్య అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ. రామాంజలి దేవి, చందా రాములు, డి. వెంకట్ రెడ్డి, ఎస్. అరుంధతి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి, ఏఏపీసీ చైర్మన్ రాయబారపు వెంకటరమణతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# గాదెపెల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





**ధర్మపురి-మీడియా టుడే-ఆగస్టు 24:**
ధర్మపురి మండలం గాదెపెల్లి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వీ+చీ=జు+టా నిధుల ద్వారా సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మహిళా సంఘ భవనాన్ని, సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసి, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి సూచించారు. గాదెపెల్లి గ్రామానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 20 వినతులు





**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 24:**
రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 20 వినతులు వచ్చినట్టు ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. మండల మహేంద్ర సంఘం అధ్యక్షులు సిలివేరి సురేష్ మేదరులకు ఆసరా పింఛన్ వర్తింపచేయాలని, బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఆకుల మహేష్, ముత్యం రెడ్డిలు మండలంలోని పలు రోడ్ల మరమ్మతులు, వంతెనల నిర్మాణం పూర్తి చేయాలని, ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు రాజమౌళి గ్రంధాలయాన్ని అందరికి అందుబాటులో ఉండే ప్రదేశానికి మార్చి..తగినన్ని పుస్తకాలు ఉండేలా చూడాలని వినతి పత్రాలు అందజేశారు. తహశీల్దార్ నాగార్జున, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఎస్సై సుధీర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామంతపూర్ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల అల్పాహారాన్ని పరిశీలించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు





**ఉప్పల్, ఆగస్టు 24(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. అల్పాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించి, రుచి చూశారు .వారానికి ఐదు రకాల టిఫిన్స్‌తో పాటు విద్యార్థులకు పాలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. అల్పాహారం నాణ్యత బాగుందని ప్రతినిధుల అభిప్రాయం. అల్పాహారం తీసుకువచ్చే డబ్బాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత బాగుందని, అయితే అల్పాహారం తరలించే డబ్బాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్కూల్‌లో మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలిరామంతపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు సోలార్ ప్యానల్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో తగినంత నీటి సౌకర్యం లేకపోవడంతో తాగునీరు, వాష్‌రూమ్‌ల వినియోగానికి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సైకిళ్లు పెట్టుకునేందుకు ప్రత్యేక స్థలం లేక రోడ్డుపైనే సైకిళ్లు వదిలేయాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలిపాఠశాలలో నెలకొన్న సమస్యలను ఇప్పటికే అధికారుల, పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు.
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత ఉన్నతాధికారులు రామంతపూర్ పాఠశాలను స్వయంగా పరిశీలించి, తరగతి గదులు, తాగునీరు, వాష్‌రూమ్‌లు, సైకిల్ పార్కింగ్ తదితర మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోసుల విజయ్ కుమార్,
ఉపాధ్యక్షులు టి. రవీందర్ రావు పాల్గొన్నారు.

## ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### రైతు నుంచి14వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డ కొలనుపాక జీపీఓ హైమద్, ఎంఆర్ఐ పూర్ణచందర్ రావు



**మీడియా టుడే, ఆగస్టు24/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సోమవారం రోజు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బుడిగ మహేష్ తండ్రి నుంచి సంక్రమించిన భూమిని పౌతీ చేసేందుకు రూ.20వేలు లంచం డిమాండ్ చేసినట్టు బాధితుడు ఆరోపించారు. రూ.14వేలు ఇవ్వాలని చెప్పడంతో బాధితుడైన మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో తహసీల్దార్ కార్యాలయ అధికారులు కొలనుపాక జీపీఓ హైమద్,ఎంఆర్ఐ పూర్ణచందర్ రావు లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు అని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగేల కిరణ్

**నడిగూడెం, ఆగస్టు 24(మీడియా టుడే)-:**



నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన రైతు వాసికర్ల శేషకుమార్ నిర్వహిస్తున్న సమీకృత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగేల కిరణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వరి, వేరుశెనగ, పండ్ల మొక్కలు, కూరగాయల పంటలను పరిశీలించారు. పంటల పెరుగుదల, నేల ఆరోగ్యం, నీటి వినియోగం, పురుగులు--తెగుళ్ల పరిస్థితిని పరిశీలించి రైతుతో చర్చించారు. పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం, సేంద్రియ పదార్థాన్ని పెంచడం, జీవ ఆధారిత ఇన్‌పుట్‌లను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఎ. కిరణ్ సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా, శాస్త్రీయ అవగాహనతో అమలు చేయాలని రైతుకు సూచించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103